# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 03 కృష్ణా/విజయవాడ మార్చి - 2023 పేజీలు - 28 రూ.20.00



## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్‌లు

బాబురెడ్డి పొక్కిరెడ్డి
తూర్పురాయలసీమ పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

మీగడ వెంకటేశ్వరరెడ్డి
తూర్పురాయలసీమ పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

పోతుల నాగరాజు
పశ్చిమరాయలసీమ పిడిఎఫ్
పట్టభద్రుల్ ఎమ్మెల్సీ అభ్యర్థి

కత్తి నరసింహారెడ్డి
పశ్చిమరాయలసీమ పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

కోరెడ్ల రమాప్రభ
ఉత్తరాంధ్ర పిడిఎఫ్
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి

# ఎస్‌టిఎఫ్ఐ ధర్నా - ఢిల్లీ



యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి


ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ప్రధానకార్యదర్శి సి.ఎన్.భారతి




ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్న యుటియఫ్ నాయకత్వం



ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్న యుటియఫ్ నాయకత్వం


జాయింట్ డైరక్టర్‌కు యుటియఫ్ ప్రాతినిధ్యం


జాయింట్ డైరక్టర్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటియఫ్ ప్రాతినిధ్యం

# తూర్పురాయలసీమ నామినేషన్


మీగడ వెంకటేశ్వర రెడ్డి

బాబురెడ్డి పొక్కిరెడ్డి

# ఉత్తరాంధ్ర నామినేషన్



కోరెడ్ల రమాప్రభ

# పశ్చిమ రాయలసీమ నామినేషన్


కత్తి నరసింహారెడ్డి

పోతుల నాగరాజు

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక



## సంపాదక వర్గం

**పి.బాబురెడ్డి**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
కె.సంజీవరెడ్డి
కె.వెంకటేశ్వర్లు
ఎం. లలితశ్రీ


## ఈ సంచికలో...


| | |
|---|---|
| ఉద్యమ నిర్మాణ దక్షుడు అమరజీవి ఏవిఎస్ | - 04 |
| ఆదినుంచి అదే కథ | - 05 |
| సిపిఎస్, జాతీయ విద్యా విధానం రద్దు | - 07 |
| బడిబయట పాఠాలు | - 08 |
| బడి పిల్లలతో ఒప్పందం చేసుకోవాలి | - 09 |
| మండలిలో ప్రశ్నించే వాణిగా ఉంటా | - 10 |
| ప్రశ్నించే గొంతుకలను గెలిపించాలి | - 11 |
| పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ | - 12 |
| అంతర్జాతీయ మహిళా దినోత్సవం | - 13 |
| తప్పు ఎవరిది? శిక్ష ఎవరికి..? | - 14 |
| ప్రశ్నోత్తరాలు | - 16 |
| జిల్లాల కౌన్సిల్ సమావేశాలు | - 19 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 25 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ` | 850-00 |
| 2 సం॥ చందా : | ` | 375-00 |
| సం॥ చందా : | ` | 200-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఉపాధ్యాయుల జీవితాలను బలిగొంటున్న విద్యాశాఖ

రాష్ట్ర విద్యాశాఖలో విపరీత ధోరణులు చోటు చేసుకుంటున్నాయి. తనిఖీల పేరుతో, సమీక్షల పేరుతో ఉపాధ్యాయులపై దాడి చేయటం, కించపరచడం అలవాటుగా మారిపోయింది. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఇటీవలి పాఠశాలలను సందర్శిస్తున్నారు. పాఠశాలలను సందర్శించడం, ఏవైనా లోపాలు గమనిస్తే వాటిని సరిచేసే విధంగా సూచనలు ఇవ్వడం వరకు ఆహ్వానించవచ్చు. కాని లోపాలను వెతకటమే పనిగా వాస్తవిక పరిస్థితులను అంచనా వేయకుండా, కేవలం ఉపాధ్యాయులను శిక్షిస్తినే మార్పు వస్తుందనేది మాత్రం వికృత ధోరణికి అద్దం పడుతుంది.

ఈ విద్యాసంవత్సరం ఆలస్యంగా ప్రారంభం అయింది. జగనన్న విద్యా కానుక కిట్లు సకాలంలో, సరిపడినంతగా పాఠశాలలకు చేరలేదు. వచ్చిన కిట్లలో నాణ్యత లేదు. బూట్ల సైజు అందరు విద్యార్థులకు సరిపడే విధంగా లేవు. వాటిలో ఎక్కువ భాగం బెల్టు ఊడిపోవటం, చిరిగిపోవటంతో విద్యార్థులు వేసుకోలేకపోతున్నారు. బ్యాగులు కుట్లు ఊడిపోవటం, చిరిగిపోవటం జరిగింది. వాస్తవ పరిస్థితులు ఇలా వుంటే బూట్లు వేసుకురాలేదని, బ్యాగులు తీసుకురావడం లేదని ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం కన్నా దుర్మార్గం మరొకటి లేదు. అసలు బాధ్యులపై చర్యలు తీసుకునే ధైర్యం లేక ఉపాధ్యాయులను బలిపశువులను చేస్తున్నారు.

విద్యా సంవత్సరం ప్రారంభంలో రెండు నెలలు రెమిడియల్ టీచింగ్ చేయండి, రెగ్యులర్ సిలబస్ వద్దు, సిలబస్ గురించి అడగం అని జిల్లా స్థాయి అధికారులు మీటింగ్‌లు పెట్టి మరీ సిలబస్ చెప్పనీయకుండా చూసి ఇప్పుడు సిలబస్ కాలేదని మెమోలు ఇవ్వటం, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవటం ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పైగా ట్యాబ్‌లు ఎన్ని రోజులైందో లెక్కపెట్టి చెప్పగలిగిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి రెగ్యులర్ సిలబస్ ఎప్పుడు మొదలు పెట్టారో తెలియకపోవటం శోచనీయం. కనీసం ఆ విషయాన్ని జిల్లా అధికారులు సైతం ఆయన దృష్టికి తీసుకురాకపోవడం వారి స్థితిని తెలియజేస్తోంది. ఉపాధ్యాయులకు రావలసిన బకాయిల గురించి ప్రభుత్వంలో ఉన్న ముఖ్య అధికారి ఒక్కసారైనా స్పందించారా?

రెండు సంవత్సరాలు కరోనా దృష్ట్యా చదువులకు దూరంగా ఉన్న విద్యార్థులు - చదువుల విషయంలో ఎలా వుంటారో, వారిని సాధారణ స్థితిలోకి తీసుకురావటానికి ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో అర్థం చేసుకుని ప్రోత్సహించే అధికారులు లేనంతకాలం విద్యావ్యవస్థకు మంచి రోజులు లేనట్టే.

ఇదే కాదు వర్క్‌బుక్స్ చాలా ఆలస్యంగా పాఠశాలలకు చేరాయి. వాటి స్థాయి విద్యార్థుల స్థాయికి మించిపోయి ఉన్నాయి. అయినా వాటిని పూర్తి చేయించలేదని, సరిగా దిద్దలేదని ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తున్న అధికారులు ఆ పుస్తకాలు రావటానికి ఆలస్యం అయిన బాధ్యులపై చర్య తీసుకోగలరా? చర్య తీసుకొని ఆ పోస్టులలో కొనసాగగలరా?

ఎన్ని మెమోలు ఇచ్చి ఎంతమంది ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటే పర్యవేక్షణాధికారి అంత బాగా పనిచేసినట్లని భావిస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిది వికృత పోకడ కాదా? పెద్దసారు మెప్పు కోసం, తమ తప్పుల్ని కప్పిపుచ్చుకొనే దానికోసం ఉపాధ్యాయులకు తాఖీదులు, సస్పెన్షన్లు, ఇంక్రిమెంట్లు కోతనే బెదిరింపులు చేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారులనేమనాలి? వాస్తవిక పరిస్థితులని పై అధికారులకు చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయి ఉపాధ్యాయులపై దండెత్తడం వారి దుర్బలత్వానికి నిదర్శనం. పల్నాడు డిఇఓ లాంటి వారి చేస్తున్న దూషణలు సభ్య సమాజానికే సిగ్గు చేటు. అలాంటి మానసిక దౌర్బల్యం ఉన్నవారు విద్యాశాఖలో పనికిరారు. వారు అహంకారంతో, పెద్దసారు మెప్పుకోసం చేస్తున్న అన్‌పార్లమెంటరీ పదజాలానికి ఉపాధ్యాయ లోకం నుండి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదు. సమాజంలో గురువులకుండే ప్రాధాన్యతను మర్చిపోయి, తాము కూడా ఒక గురువు ద్వారా ఎదిగామనే ఇంగితజ్ఞానం లేకుండా చేస్తున్న వాఖ్యలకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఆయనను బదిలీతో సరిపెట్టటం కాదు, విద్యాశాఖనుండే తప్పించాలి.

విద్య అనేది కేవలం శరీరానికి సంబంధించినది కాదు. ఒక్కరితోనే జరిగిపోయే పనికాదు. అది ఒక సృజనాత్మక కార్యం. ఉపాధ్యాయ-విద్యార్థి కృషితో నెరవేర్చాల్సిన ప్రక్రియ. ఉపాధ్యాయులొక్కరితోనే పూర్తి అయిపోవటానికి ఫైలులోని కాగితాలు కాదు. ఈ విషయాన్ని గుర్తెరగని అధికారుల చర్యల వలన ఉపాధ్యాయులు ఒత్తిడికి లోనవుతున్నారు. ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు.

ఉపాధ్యాయులు మనో నిబ్బరంగా ఉండాలని, ఇలాంటి సవాళ్ళు ఉపాధ్యాయ ఉద్యమానికి కొత్త కాదని, వాటిని ఎదుర్కోవటానికి యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అండగా ఉంటారని, విద్యాశాఖ అధికారుల వైఖరిని మార్చుకోకపోతే పోరాటం ద్వారా ఎదుర్కొంటామని తెలియజేస్తున్నాం.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**

ఏవిఎస్ గారి వర్ధంతి సందర్భంగా...

# ఉద్యమ నిర్మాణదక్షుడు అమరజీవి ఏవిఎస్



1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన యుటిఎఫ్‌కు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అప్పారి వెంకటస్వామి 25 సం॥ల పాటు పనిచేసి 2000 సం॥ జనవరి 18,19,20 తేదీలలో కాకినాడలో జరిగిన రజతోత్సవాలలో కొత్తతరానికి ఆ బాధ్యతలను అప్పగించారు. ఈ కాలంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వం 7వేల నుండి లక్షకు పెరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు ఉద్యమం విస్తరించింది. విజయవాడ, హైదరాబాద్‌లలోని రాష్ట్ర కార్యాలయాలతో పాటు అనేక జిల్లా కేంద్రాలలో విలువైన కార్యాలయ భవనాలు సమకూరాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల, మేనేజిమెంట్ల, క్యాడర్ల ఉపాధ్యాయులను కలుపుకొని రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలన్నిటిలో అగ్రగామి సంఘంగా యుటిఎఫ్ ఆవిర్భవించింది. అమరజీవులు దాచూరి రామిరెడ్డి, మైనేని వెంకటరత్నం వంటి నేతల సాహచర్యంతో వెంకటస్వామి గారు చేసిన నిర్విరామ కృషి కారణంగా ఇది సాధ్యపడింది.



**జి.ప్రభాకరవర్మ**
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

1953లో ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రవేశించిన వెంకటస్వామి గారు 1958 నుండి బాధ్యతలు తీసుకొని చురుకుగా పాల్గొన్నారు. "యూనియన్" పెత్తనానికి అడ్డుకట్టవేసి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌ను ఎదురులేని సంఘంగా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించారు. 1968లో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిక్టర్డు) రూపంలో సంఘంలో వచ్చిన చీలిక సంక్షోభ కాలంలో ఎ.వి. ఎస్. గారు నికరంగా నిలబడి కార్యకర్తలను సమైక్యపరచి సంఘాన్ని నిలబెట్టారు.

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య మరణం తర్వాత సంఘ నాయకత్వంలో వచ్చిన అరాచక, విచ్ఛిన్నకర పోకడలకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. ఆ సమయంలో చెన్నుపాటి ఆశయాలబాటలో ఉపాధ్యాయుల పక్షాన నికరంగా పనిచేయగలిగిన సంఘం చారిత్రక అవసరంగా గుర్తించిన ఫలితంగా 1974 ఆగస్ట్ 10న యుటిఎఫ్ ఆవిర్భవించింది. వెంకటస్వామి గారు ప్రధానకార్యదర్శిగా ఎన్నుకోబడినారు. నాటి నుండి యుటిఎఫ్ అంచెలంచెలుగా ఎదిగి అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా ఎదిగి నేటికీ కొనసాగుతున్నది. సమస్య పరిష్కారమయ్యేవరకు రాజీలేకుండా పోరాడడం, అవినీతికి వ్యతిరేకంగా నికరంగా నిలబడి పనిచేయడం సంఘానికి వెంకటస్వామి గారు చూపిన మార్గం ఉద్యమ వాణిగా ఐక్య ఉపాధ్యాయ పత్రికను తీర్చిదిద్దడం, 1981లో ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక డైరీని తీసుకొనిరావడం, ప్రచురణల విభాగం తరపున అధ్యాపక దర్శిని పేరుతో ఉద్యోగులందరికీ వర్తించేవి మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా వర్తించే ప్రభుత్వ ఉత్తర్వుల సంపుటాల ప్రచురణ 10వ తరగతి విద్యార్థుల కోసం మోడల్ టెస్ట్ పేపర్ల ముద్రణ వంటి బహుముఖ కార్యక్రమాలతో సంఘాన్ని ఉపాధ్యాయులకు చేరువచేసారు.

కార్యకర్తలతో, ఉపాధ్యాయులతో ఆప్యాయంగా మాట్లాడడం, వయసులో చిన్నవారైన కార్యకర్తలను కూడా గౌరవించి మాట్లాడడం వెంకటస్వామి గారి ప్రత్యేకత. కార్యకర్తల వ్యక్తిగత, కుటుంబ ఇబ్బందులను తెలుసుకొని తగు సలహాలు ఇస్తుండేవారు. జిల్లాల పర్యటనలకు వెళ్ళినప్పుడు కార్యకర్తల ఇళ్ళలోనే బసచేసి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారందరిలో కూడా సంఘం పట్ల అభిమానం పెరిగేలా చేసేవారు.

వెంకటస్వామి గారి వ్యక్తిగత జీవన విధానం ఎందరికీ స్ఫూర్తి నిచ్చేది. సమయపాలనకు, ఆర్థిక క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. పూర్తికాలం పనిచేస్తేనే పటిష్టమైన ఉద్యమ నిర్మాణం చేయగలమని భావించి 1978లో 14 సం॥ల సర్వీసును త్యాగం చేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసారు. కుటుంబంతో కలిసి విజయవాడకు మకాం వచ్చారు. 2001 మార్చి 21న తుది శ్వాస విడిచేవరకు ఉద్యమమే జీవితంగా పనిచేసిన నాయకుడు ఎ.వి.ఎస్. ఆ ప్రయాణంలో ఆయనకు తోడుగా వారి సతీమణి సత్యవతి గారు ఇచ్చిన సహకారం, ప్రోత్సాహం మరచిపోలేనివి. వారు ఆదర్శ దంపతులు. ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబాలకు చెందిన వారితో తమ సంతానానికి కులాంతర వివాహాలు చేసి ఆదర్శంగా నిలిచారు.

ప్రస్తుతం దేశంలోను, రాష్ట్రంలోను అనుసరిస్తున్న సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా వినిమయ సంస్కృతి పెరిగింది. సమాజం పట్ల బాధ్యత తగ్గుతున్నది. ఇలాంటి తరుణంలో కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయడానికి ఎ.వి. ఎస్. స్ఫూర్తి ఎంతగానో ఉపయోగ పడుతుంది. వెంకటస్వామి గారు చూపిన ఆశయాల బాటలో ప్రయాణిస్తూ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల శ్రేయస్సుకు నికరంగా నిలబడి పనిచేయడమే ఆయనకు మనమిచ్చే నివాళి.

# ఆది నుంచి అదే కథ



శ్రీ ఎం.వి.ఎస్. శర్మ Ex.MLC
ఉత్తరాంధ్ర జిల్లాల నియోజకవర్గ గ్రాడ్యుయేట్

అదానీ కంపెనీ షేర్లను వారు సృష్టించిన డొల్ల కంపెనీలే కొన్నాయి. షేర్ల విలువను కృత్రిమంగా పెంచాయి. ఇప్పుడు వాటి విలువ పడిపోవడంతో నష్టపోయింది కూడా ఆ కంపెనీయే గనుక దీంతో జనానికేమి నష్టమని కొందరంటున్నారు. కానీ, అదానీ షేర్ల విలువ పడిపోవడం వెనుక, అతని కంపెనీ ఆస్తులు పెరగడం వెనుక పరోక్షంగా ప్రజాధనం ఏ విధంగా నష్టపోయిందనేదే ఇందులో అసలు కిటుకు.

ప్రస్తుతం జరుగుతున్న మోదీ-అదానీ వ్యవహారం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలింది.ఇప్పుడు కేంద్రం తూతూ మంత్రంగా విచారణ జరిపించి ప్రజలను మభ్యపెట్టే అవకాశం లేకపోలేదు. ఆ మాయలో దేశ ప్రజలు చిక్కుకోవచ్చు కూడా.కానీ విదేశీ మదుపరులు ఎందుకు నమ్ముతారు,వారెందుకు మోసపోతారు?

అదానీ కుటుంబం మొదట వజ్రాల వ్యాపారం చేసింది.ముడి వజ్రాలను మొదట అదానీ కుటుంబం ఏ ఆఫ్రికా నుంచో దిగుమతి చేసుకున్నది. వాటిని వజ్రాభరణాలుగా మార్చి ఎగుమతి చేసింది. ఎగుమతుల ప్రోత్సాహకానికి ప్రభుత్వం కొన్ని రాయితీలు ఇచ్చింది. ఆ రాయితీలను పొందాలంటే సరైన ఆధా రాలను చూపించాలి. కానీ,అదానీ కుటుంబం దిగుమతులు,ఎగమతులు జరిగినట్టుగా నకిలీ కాగితాలను సృష్టించింది. అదానీ వ్యాపారం అక్కడి నుంచి ప్రారంభమైంది. మొదటి రాయితీగా అదానీ కుటుంబం రూ.680 కోట్లు కొట్టేసింది.నయా పైసా పెట్టుబడి లేకుండానే అదానీ వ్యాపారం ఇలా షురువైందన్నమాట.వాస్తవమేమంటే వజ్రాల దిగుమతి, ఎగుమతి అనేది ఒక భ్రమ.ఇలా ప్రభుత్వ రాయితీలు పొందడం కోసమే డొల్ల కంపెనీలు కోకొల్లలుగా అదానీ కుటుంబం సృష్టించింది.

అదానీ డొల్ల కంపెనీలు పొందిన ప్రభుత్వ రాయితీ సొమ్ము ఎవరిదో కాదు, ప్రజలు చెల్లించిన పన్నులే. అదానీ కుంభకోణానికి సహకరించిన వారు కేతన్ పరేఖ్ లాంటి ఆరితేరిన ఆర్థిక నేరగాళ్లు.ఆర్థిక నేరాలు చేసి ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు దొరకని, పరారీలో ఉన్న నిందితులంతా అదానీకి భాగస్వాములు.పరారీలో ఉన్న ఆర్థిక నేరగాని కుమారుడికి అదానీ తన కూతురునిచ్చి పెళ్లి చేశాడు. వీరి ప్రత్యేకత ఏమంటే..

ఓవర్ ఇన్వాయిసింగ్.... ఉదాహరణకు అదానీ సోలార్ పవర్ ధర. వారు కొనుగోలు చేసిన మెషినరీ ఖరీదు, ఉత్పత్తి వ్యయాన్ని జోడించి లాభసాటిగా విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్ముతారు. ప్రభుత్వం కొనుగోలు చేసే విద్యుత్ ధరను నిర్ధారించడానికి రెగ్యులేటరీ అథారిటీ ఉంటుంది. ఇందులో మోసం ఎక్కడుందంటే, అంతర్జాతీయ మార్కెట్‌లో వారు కొనుగోలు చేసిన సోలార్ ఎక్విప్‌మెంట్ వంద కోట్లు ఉందనుకుందాం. దాన్ని ఒక కంపెనీ రెండు వందల కోట్లకు కొంటుంది. మరో కంపెనీ దీన్నే నాలుగు వందల కోట్లకు కొంటుంది. దాన్నీ కొనుగోలు చేసిన మరో కంపెనీ దాన్ని 800 కోట్లకు అమ్ముతుంది. అదానీ ఆ 800 కోట్ల ఎక్విప్‌మెంట్ వ్యయానికి ఉత్పత్తి వ్యయాన్ని జోడించి సోలార్ విద్యుత్‌కు ధర నిర్ణయించి ప్రభుత్వానికి అమ్ము తారు. దీన్నే ఓవర్ ఇన్వాయిసింగ్ అంటారు. ఆ రకంగా బొగ్గును ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే మన జెన్‌కో లాంటి కంపెనీకి అదానీ అమ్ముతాడు.ఈ జెన్‌కో కంపెనీలు కనీసం 10 శాతం అదానీ బొగ్గును కొనాలనేది కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధన. అక్కడ రూపాయికి కొన్న దాన్ని ఇక్కడ మన జెన్‌కోకు రూ.10కి అమ్ముతారు.ఆ మొత్తాన్ని విద్యుత్ వినియోగదారులు చెల్లించాలి.

ఇక్కడ అదానీ ఆస్తులు పెరగడం,తగ్గడం ముఖ్యం కాదు.అండర్ ఇన్వాయిసింగ్,ఓవర్ ఇన్వాయిసింగ్‌ల ద్వారా జరిగే మోసం ముఖ్యమైనది. ప్రభుత్వం అదానీకి చదరపు మీటరుకు రూపాయి చొప్పున భూమి అమ్మితే,దాన్నే అక్కడే ఇంకొకరికి రూ.14 చొప్పున లీజుకు ఇస్తాడు. అలా ప్రభుత్వం నుంచి తీసుకున్న అడవులను ధ్వంసం చేసి పర్యావరణానికి విఘాతం కలిగిస్తారు.ఈ విధ్వంసాన్ని ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేదనేది అసలు ప్రశ్న. పర్యావరణానికి అదానీ కంపెనీ కలిగించిన నష్టానికి అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం రూ.800 కోట్ల జరిమానా విధించింది కూడా.కానీ మోదీ ప్రభుత్వం ఆ జరిమానాను రద్దుచేసింది.ఇలా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అదానీకి పలురకాలుగా లబ్ధి చేకూరుస్తూనే వచ్చింది.

ఇక స్టాక్ మార్కెట్, స్టాక్ మ్యానిప్లేషన్ విషయానికి వద్దాం. ఇందులో జరిగే నష్టం ఏమంటే .... వారి కంపెనీల వాటాలను వారే పెంచి, పెరిగిన వాటాలను వారే కొనుగోలు చేస్తారు. పెరిగిన స్టాక్ వల్ల ఎవరికి నష్టం లేదు కానీ, కృత్రిమంగా పెంచిన స్టాక్‌లను బ్యాంక్‌లు, ఫైనాన్స్ కంపెనీలకు పూచీగా చూపించి బాండ్స్ అమ్మడం. బాండ్స్ అమ్మడమంటే ఏమిటి? అప్పు తీసుకోవడం. బాండ్స్ అమ్మడానికి బ్యాకప్ ఏమిటీ షేర్స్. మరి షేర్ వ్యాల్యూనే పడిపోతే? మరి బాండ్స్ కొన్నవాళ్ల పరిస్థితి ఏమిటి? వీటిని కొన్నవాళ్లలో 34 శాతం బ్యాంకులు,బీమా కంపెనీలే ఉన్నాయి.ఇంకో 34 శాతం ఫారెన్ ఇన్వెస్టర్లది. ప్రైవేట్ వ్యక్తులు కొన్నది చాలా తక్కువ శాతం. ఇందులో హోల్‌సేల్‌గా జరిగిన మోసాలే ఎక్కువ. దీంట్లో విదేశీ మదుపరులకు భారీగా నష్టం వాటిల్లింది.

అదానీ షేర్లు అసాధారణ రీతిలో ఉన్నపళంగా పెరగడంతో విదేశీ మదుపరులకు అనుమానం వచ్చింది. దీంతో వారు హిండెన్‌బర్గ్‌ను రంగంలోకి దింపారు. ఈ సంస్థ షేర్ మార్కెట్లను లోతుగా అధ్య యనం చేస్తూ పెట్టుబడులను పెట్టేవారికి సలహాలు ఇస్తుంది. ఇక్కడ జరిగిందేమంటే పేకాట ఆడటమే తప్పు. అయితే ఆ ఆటలోనూ కొన్ని నిబంధనలు పాటించాలి. పాటించకపోతే.. నిర్వాహకులకు చర్య తీసుకునే అధికారం ఉంటుంది. ఇప్పుడు అంతర్జాతీయంగా స్టాక్‌మార్కెట్ వ్యాపారాల్లోనూ అదానీ నిబంధనలను ఉల్లంఘించాడు. వాటినే హిండెన్‌బర్గ్ బయట పెట్టింది. స్టాక్ మార్కెట్‌లో జూదం ఆడే వారందరిని అదానీ మోసం చేస్తున్నాడని, అంతర్జాతీయ సంస్థలను అప్రమత్తం చేస్తూ హిండెన్ బర్గ్ తన పరిశోధన నివేదికను బయట పెట్టింది.

ఇది అదానీ వ్యాపార సామ్రాజ్యం. ఇందులో విమానాశ్రయా లున్నాయి, ఓడ రేవులు, రైల్వేలు కూడా ఉన్నాయి. వీటిని లీజుకు తీసుకోవడం, వాటిద్వారా జరిగే ఎగుమతులు, దిగుమతులపై ఒక కమిషన్ ఏజెంట్‌గా చార్జీలు వసూలు చేయడం వరకే అదానీ సంస్థ పరిమితం. అందుకే టాటా, బిర్లాల మాదిరిగా అదానీ వద్ద ఉద్యో గులు లక్షల సంఖ్యలో ఉండరు. వేలల్లో మాత్రమే ఉంటారు. దీంతో ఖర్చు తక్కువ, లాభాలు ఎక్కువ. ఆ మాటకొస్తే ముందు నుంచి బడా పారిశ్రామికవేత్తలుగా ఉన్న టాటా, బిర్లాల కంటే ఎక్కువ సంపదనను స్వల్ప వ్యవధిలో అదానీ కూడబెట్టాడు.

అదానీ చేసే వ్యాపారాల వల్ల ప్రజలకేం నష్టం అన్నది ఇప్పుడు ప్రజలు అర్థం చేసుకోవాలి. తాను లీజుకు తీసుకున్న ఎయిర్ పోర్టులు, పోర్టులలో హ్యాండ్లింగ్ చార్జీలను పెంచితే ఆ భారాన్ని టికెట్లు, చార్జీల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తాడు. ఇవేకాకుండా రైల్వే గ్యారేజీలను, ఆహార ఉత్పత్తులను నిలువ చేసే గోదాములను కూడా అదానీ గ్రూప్ లీజుకు తీసుకుంటుంది. ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టకుండా ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడులతో నెలకొల్పిన మౌలిక సదుపాయాలను హస్తగతం చేసుకోవడమే అదానీ పని. సంపద, ఉత్పత్తి సృష్టించే పని చేయకుండా కొల్లగొట్టడమే అదానీ సంస్థ ఏకైక లక్ష్యం. దీనికి ప్రభుత్వ ప్రోత్సాహం, అండదండలు ఉంటాయి.

ప్రపంచ పెట్టుబడిదారి వ్యవస్థలో మన దేశం కూడా ఒక భాగం. మనకూ విదేశీ పెట్టుబడులు వస్తుంటాయి, ఇతర దేశాల్లో మనమూ పెట్టుబడులు పెడుతాం. అదానీకి 30 దేశాల్లో వ్యాపారాలు, పెట్టుబడుల లావాదేవీలున్నాయి. మన దేశంలో అయితే అదానీని కాయడానికి మోదీ ఉన్నాడు. మరి ప్రపంచం మొత్తమ్మీద అదానీని కాయడానికి ఎవరుంటారు?. నిబంధనలకు విరుద్ధంగా అదానీ ఉంటే ఐఎంఎఫ్‌నో, వరల్డ్ బ్యాంకో కాయడానికి సిద్ధంగా ఉండదు కదా? భారత ప్రభుత్వం ప్రపంచ మదుపరులకు విశ్వాసం కలిగించలేని పక్షంలో భారతదేశానికి విదేశీ పెట్టుబడుల రాక తగ్గే ప్రమాదం ఉన్నది. తత్ఫలితంగా విదేశీ మారకద్రవ్యం, ఆర్థిక సంక్షోభాలు తలెత్తుతాయి. భారత ప్రభుత్వానికి అదానీ విశ్వాసం ఉంటే సరిపోదు, ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంకుల విశ్వాసం కూడా అవసరం. అప్పుడే ప్రపంచ మదుపరుల విశ్వాసాన్ని పొంద గలుగుతాం.

తాజాగా అదానీ వ్యవహారంతో కోల్పోయిన ప్రపంచ మదుపరుల విశ్వాసం పొందాలంటే ఆ దిశగా భారత ప్రభుత్వం నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉన్నది. లేకుంటే దేశానికి నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నది. మొత్తంగా ప్రభుత్వానికి అదానీ వ్యవహారం గుదిబండలా తయారైంది. అందుకే మోదీ ప్రభుత్వం లోన భయపడుతున్నా, బయటికి మాత్రం మాకేం సంబంధం లేదన్నట్టుగా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నది. అందుకే, అదానీ వజ్రాల వ్యాపారం మొదలుకొని స్టాక్‌మార్కెట్ దాకా జరుగుతున్న మోసాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి. వారిని చైతన్యపరచాలి. హిండెన్‌బర్గ్ అదే చేసింది. అదానీ వ్యవహారం మొత్తం బయటపెట్టేసరికి రాజుగారి దేవతావస్త్రాల వలె దేశం ఒక్కసారిగా భగ్గుమన్నది. ఇందులో అసలు దేశంలో ఏం జరుగుతుందనే విషయమై ప్రజలు నిజాలను నిగ్గు తేల్చుకోవా ల్సిన అవసరం ఉన్నది.

(వ్యాసకర్త: మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ పాత్రికేయుడు)
94900 99222

*@Namaste Telangana* దినపత్రిక నుండి సేకరణ

## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధింవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# సిపిఎస్, జాతీయ విద్యా విధానం రద్దు

## ఎస్‌టిఎఫ్ఐ పార్లమెంట్ మార్చ్‌లో ఉపాధ్యాయుల డిమాండ్




కొత్త పెన్షన్ విధానం (సిపిఎస్) రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) పునరుద్ధరించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) నేతలు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24న ఢిల్లీలో జంతర్ మంతర్‌లో ఐదు డిమాండ్ల సాధన కోసం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు. ఎస్‌టిఎఫ్ఐ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు కదంతొక్కారు. మోడీ సర్కార్ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లకార్డులు చేబూని నినదించారు. ఈ సందర్భంగా ఎస్‌టిఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెసి హరికృష్ణ, సిఎన్ భారతి మాట్లాడుతూ.. విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేసేందుకు మోడీ సర్కార్ విధానాలు రూపకల్పన చేసిందని విమర్శించారు. నూతన పెన్షన్ విధానానికి భూమికగా ఉను పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని తక్షణం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా వచ్చిన పెన్షన్ లేని నూతన పెన్షన్ విధానం భవిష్యత్తులో ఉద్యోగులకి ఆర్థిక నష్టాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్ఎస్‌డిఎల్‌లో మదుపు చేసిన సొమ్మును తిరిగి రాష్ట్రాలకు చెల్లించబోమని చెప్పటంపై మండిపడ్డారు. సిపిఎస్‌ను రద్దు చేయకుండా రాష్ట్రాలను నియంత్రించే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు. రాజ్యాంగ విలువలను, జాతీయ సమైక్యత భావాలను విద్యావిధానం నేర్పాల్సి ఉందన్నారు. విద్య వ్యాపారం చేయటాన్ని, విద్య కేంద్రీకరణ చేయటాన్ని ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్‌టిఎఫ్ఐ జాయింట్ జనరల్ సెక్రటరీ సుకుమార్ పైన్, కోశాధికారి ప్రకాష్ చంద్ర మొహంతి మాట్లాడుతూ డిమాండ్లు నెరవేర్చకుంటే రాష్ట్రపతికి లక్షలాది మంది ఉపాధ్యాయుల సంతకాలతో కూడిన మెమొరాండం అందజేస్తామని స్పష్టం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చేవరకు దేశవ్యాప్త ఆందోళన కొనసాగిస్తామని ఉపాధ్యాయులు హెచ్చరించారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.టి.శివరాజన్, మోహన్‌దాస్ పండిట్, ఎస్. మయిల్, మహావీర్ సిహాగ్, బినోద్ బిహారీ పాణిగ్రాహి, చారులత మహపాత్ర, జాతీయ కార్యదర్శి బద్రునిసా, మహ్మద్ అల్లావుద్దీన్, కృష్ణప్రసను భట్టాచార్య, నాగేంద్ర సింగ్, సాయిబల్ రాయ్, ధర్మేంద్ర సింగ్ ఎ. శంకర్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు యూసఫ్ తరిగామి, జెఎన్ యు ఎస్ యు అధ్యక్షురాలు ఐషీఘోష్ సంఘీభావం తెలిపారు.

**ఏపి, తెలంగాణ నాలుగొందల మంది హాజరు**

ఎస్‌టిఎఫ్ఐ పిలుపు మేరకుపార్లమెంట్ మార్చ్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుంచి యుటిఎఫ్ తరపున 400 మంది ఉపాధ్యాయులు పాల్గన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎస్ కుసుమకుమారి, రాష్ట్ర కోశాధికారి బి. గోపి మూర్తి, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు, డి అపర్ణ, ఎం శ్రీలక్ష్మి, సి హెచ్ పట్టాభి రామయ్య, కె. కమల కుమార్, ఎస్. రతురాజు తదితరులు పాల్గన్నారు.

పార్ట్ -4

# బడి బయట పాఠాలు

## (అధికారం - పలుకుబడి)



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ఒక సాక్షిగా పోలీసుతో నేను ఎదుర్కొన్న అనుభవం తెలియ జేసాను. ఒక్క పోలీస్‌తోనేగాదు బడి, గుడి, ఆఫీసు, కోర్టు జైలు ఏ సేవా సంస్థలైనా ఒకటే. సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. అదే సమయంలో అధికారం పలుకుబడి గల వారికి సాగిలబడి కాని పనులు (చట్ట వ్యతిరేకమైనవి) కూడా చేసి పెడుతున్నాయి. ఈ సంగతులు సామాన్యులందరికీ తెలిసిన రహస్యాలే. కాని సొంత అనుభవాలు అందరికీ ఉండవు. అందుకని ఉదాసీనంగా ఉంటారు. ముఖ్యంగా నాలాంటి మధ్య తరగతి మేధావులు ఈ వ్యవస్థల మీద భ్రమలు వదలలేరు. నాలో ఈ భ్రమలు వదలగొట్టిన మరో రెండు అనుభవాలు తెలియజేసి బడి బయట పాఠాలను ముగిస్తాను.

1. అనుకోకుండా ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా జైల్లో ఖైదీలకు చదువు చెప్పే కార్యక్రమంలో పాల్గొన్నాను. 22మంది విద్యావంతులైన రిమాండు ఖైదీలకు చదువు ఎలా చెప్పాలో 4 రోజులు ట్రైనింగ్ ఇచ్చాను. వీరు ఒక్కొక్కరు పదేసి మంది ఖైదీలకు చదువు చెప్పాలి. 3 నెలలు వారానికి రెండుసార్లు జైలుకు వెళుతూ కార్యక్రమాన్ని పర్యవేక్షిం చాను. ఈ సందర్భంలో ఈ 22మంది వాలంటీర్లతో పరిచయం ఏర్పడింది. వారు జైలుకు ఎందుకొచ్చారో చెబుతూ ఉంటే నా తల తిరిగిపోయింది. వాళ్లంతా కళాశాలల్లో డిగ్రీ పీజీలు చదువు తున్న విద్యార్థులు. అధికారం వెలగబెడుతున్న ఒక జాతీయ రాజకీయ పార్టీ విద్యార్థి విభాగంలో పనిచేస్తున్నారు. వారిని జిల్లా పార్టీ నాయకుడు రెచ్చగొట్టి ఒక ప్రత్యర్థి రాజకీయ పార్టీ నాయకుడిని చంపించాడు. ఆ సందర్భంగా అరెస్టు గాబడి ఏడాది నుండి రిమాండు ఖైదీలుగా జైల్లో ఉన్నారు. కేసు విచారణ జరుగుతున్నది. ఆ యువకులు శిక్ష పడుతుందేమోనని భయపడు తున్నారు. "మన పార్టీ పరిపాలిస్తున్నది. పోలీసులు కోర్టులు మనల్ని ఏమి చేయలేవు- మీకు శిక్షలు పడవు" అంటూ నాయకుడు చెబుతున్నారట. "మేము తప్పు చేసాం సార్" అంటూ వారు నా ముందు పశ్చాత్తాపం వెల్లడించారు.

నాకు పెద్ద సందిగ్ధం ఏర్పడింది. శిక్షపడితే వారి జీవితాలు నాశనం అయిపోతాయి. శిక్ష పడకపోతే హంతకులు నేరస్తులు తప్పించుకొనిపోతారు. మరింతగా నేరస్థులుగా మారవచ్చు. లేదా రాజకీయ నాయకులై మనల్నే పాలించవచ్చు. రెండేళ్లకు వారిపై మోపబడ్డ హత్యా నేరం కోర్టు కొట్టి వేసింది. జైలు నుండి అంతా విడుదలయ్యారు. ఆ తర్వాత ఏమి జరిగి ఉంటుందో పాఠకుల ఊహకే వదిలేస్తున్నాను. అధికారం ఏమి చేసిందో చూసాను. పలుకు బడి ప్రభావం కూడా ఎలా ఉంటుందో రెండో సంఘటన కూడా తెలియజేస్తాను.

2. నాకు విదేశం వెళ్లి వచ్చే అవకాశం వచ్చింది. పాసుపోర్టు సంపాదించాను. కాని ఏ దేశం వెళ్లాలనుకొంటున్నామో ఆ దేశ రాయబార కార్యాలయం అనుమతి ఇవ్వాలి. అంటే వీసా ఇవ్వాలి. వీసా ఇవ్వాలంటే మన ప్రభుత్వం దేశం వదిలి వెళ్లడానికి నిరభ్యంతర పత్రం అంటే ఎన్ఓసి (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) ఇవ్వాలి. నేను ప్రభుత్వ ఉద్యోగినిగాబట్టి నా జిల్లా విద్యాశాధికారి డిఇఓ ద్వారా డైరక్టరుకు అర్జీ పెట్టుకోవాలి. ఇది ఎన్నో రోజులకుగాని తెమిలే సమస్య గాదు. డైరక్టరుకు అర్జీ రాసి డిఇఓ ఆఫీసు వెళ్లాను. అక్కడ నాకు తెలిసిన ఒక హెడ్మాష్టరు కనిపించి ఎన్ఓసి కోసం మూడు నెలలనుండి తిరుగుతున్నాననే జవాబే ఇవ్వడం లేదనీ చెప్పారు. నాకున్న సమయం వారం రోజులే. భయపడ్డాను. ఆఫీసు లోపలకెళ్లగానే నా స్టూడెంట్ ముఖ్యమైన సీట్‌లో కన్పించాడు. వెళ్ళి విషయం చెప్పాను. ఒక అరగంటలో డిఇఓ దగ్గర సంతకం పెట్టించి కాగితం తెచ్చి నా చేతికిచ్చాడు. నేను ఆశ్చర్యపోయాను. ఆ రాత్రికే ట్రైన్ ఎక్కి ఆ కాగితం తీసుకొని హైదరాబాద్ మా యూనియన్ ఆఫీస్‌కు వెళ్లాను. ఉదయం ఆ డైరక్టర్ ఆఫీస్ బాధ్యుడైన ఒక యూనియన్ లీడర్‌కు నన్ను అప్పగించారు. ఉదయం 11 గంటలకు ఆఫీసుకు వెళ్లి సాయంకాలం 3 గంటలకు ఎన్ఓసి సర్టిఫికెట్ తీసుకొని వచ్చాను. ఇంత వేగంగా పని జరుగుతుందా అని నాకు నేనే ఆశ్చర్యపోయాను. ఇది పలుకుబడి గొప్పతనం – అధికారం, పలుకుబడి మాత్రమేగాదు చాలాసార్లు డబ్బు కూడా ముఖ్యమైన భూమిక పోషిస్తుంది.

మరి అధికారం, పలుకుబడి, డబ్బులేని వారి పరిస్థితి ఏమిటి? సమన్యాయం జరగని ఈ విచిత్ర దుర్భర వ్యవస్థలను మార్చుకోవాలని ఇందుకోసం మన శక్తి మేరకు ప్రయత్నించాలని అనుకోకుండా ఎలా ఉండగలం. తెలిసి కూడా ఉదాసీనంగా ఉండడమంటే ఈ నేరంలో మనమూ భాగస్వాములమయినట్లే గదా!

అందుకే బడి బయట ఏమి జరుగుతుందో సందర్భం వచ్చినప్పుడు మనం పిల్లలకు చెప్పాలి.

పిల్లల్ని ప్రశ్నించే విద్యార్థులుగా ప్రశ్నించే పౌరులుగా తయారు చెయ్యాలి.

ప్రశ్నే అన్ని సమస్యలకు జవాబు.

ప్రశ్నించడం చేతగాని వాళ్లు ఆలోచించలేరు.

ఇప్పుడు మనం తయారు చేస్తున్నది ఆలోచించలేని వాళ్లనే గదా?

# బడి పిల్లలతో ఒప్పందం చేసుకోవాలి



**ఎన్.వెంకటేశ్వర్లు**
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

పరిశ్రమల కోసం, పర్యాటక రంగ అభివృద్ధి కోసం, ఉపాధి కోసం పరిశ్రమల అధిపతులతో ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఈ పరిశ్రమల అధిపతులు కార్పొరేట్ అధిపతుల కనుసన్నల్లో ఉంటారు. ఈ కార్పొరేట్ అధిపతులు ప్రపంచబ్యాంకు తో ఒప్పందం చేసుకుంటారు. ఈ ఒప్పందాలన్నీ ప్రజల కోసమేనని దీర్ఘాలు తీస్తూ ఉంటారు. **ప్రజలంటే 1% ప్రజలా లేక 99% సంపద సృష్టించే ప్రజలా...**ఎవరితో ఎవరు ఒప్పందం చేసుకుంటు న్నారో తెలియక సామాన్య ప్రజలు అయోమయంలో కొట్టుమిట్టాడు తున్నారు.

**ఒప్పందాలు :**

ప్రభుత్వ విద్యుత్తు రంగాన్ని ప్రైవేటు విద్యుత్ రంగంగా మార్చిన ఒప్పందం; 4జిని 5జిగా మార్చి గాలిని సైతం అమ్ముకునే ఒప్పందం; ప్రభుత్వపాలు ని ప్రైవేటు పాలు గా మార్చిన ఒప్పందం; ప్రభుత్వ రంగ పరిశ్రమలు, సంస్థలను కార్పొరేట్ వారికి కారుచౌకగా అమ్మివేసే ఒప్పందం; దేశ ప్రజల ఊపిరి అయిన విశాఖ ఉక్కుని కార్పొరేట్లకు అప్పగించే ఒప్పందం ఇవన్నీ ఎవరితో ఎవరు ఒప్పందం చేసుకుంటున్నారు .. ఎవరికి ప్రయోజనం కలుగుతున్నాయి.. ఎవరికి నష్టం చేకూరుతున్నాయి.. **ప్రజలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే నష్టమైనా, లాభమైనా ప్రజలకి, ప్రభుత్వానికే చెందుతుంది.** లాభ నష్టాలనుభవించే ప్రజలతో సంబంధం లేకుండా ప్రభుత్వమే కార్పొరేట్లతో ఒప్పందం చేసుకుంటే ,ప్రజలు ఎందుకు నష్టాలు భరాయించాలి. పన్నుల బాదుడు ఎందుకు అనుభవించాలి. అదేమంటే ప్రజాప్రతినిధులందరూ ప్రజలు ఎన్నుకున్న వారే కదా అంటారు... అవును ప్రజలే గెలిపించారు.... లెక్కించిన ఓట్లలో ఒకటి ఎక్కువ ఎవరైతే వారిదే గెలుపు.... **అంతేగా**

**కార్పొరేట్ ఒప్పంద ఫలితం :**

కార్పొరేట్ పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు లాభాల ధ్యేయం తప్ప ప్రజల రక్షణ ధ్యేయంగా ఉంటుందా... కరోనా సందర్భంగా ఆరోగ్య రంగం కార్పొరేట్ అయితే ఎలా ఉంటుందో ప్రజల అనుభవించారు కదా... కార్పొరేట్ వాహనాల కోసం శవాలు సైతం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మానవత్వం మచ్చుకైనా లేదు. ప్రధానంగా డబ్బు చుట్టే ఆలోచనలు ముందు వచ్చాయి. ఏమైనా దేశ సంపద ను సృష్టించిన సృష్టికర్తలుప్రజలు. ఏ ఒప్పంద మైన ప్రజల ద్వారానే జరగాలి. ప్రజలతోనే చేసుకోవాలి.

**విద్యారంగ ఒప్పందం :**

నాణ్యమైన విద్య అందించటం, ప్రపంచ స్థాయి విద్యార్థిగా మార్చడం లక్ష్యంగా విద్యారంగంలో సంస్కరణలు చేస్తున్నారు. కానీ ఆచరణలో బడిని వదిలి పిల్లలు వలస పోతున్నారు. కొన్ని బడులు సహజ సిద్ధ మూసివేతకు గురిఅవుతున్నాయి. ఉపాధ్యాయులు సరిగ్గా చెప్పడం లేదని వారిని తగ్గించేస్తున్నారు. సర్దుబాటు చేస్తున్నారు. ఇంకా తగ్గించాలంటే ఒత్తిడికి గురి చేస్తే వారే సర్దుకుంటారని... పొమ్మనలేక పొగ పెడుతున్న వైనం నేడు కనిపిస్తుంది. రెండు మీడియంలో ఉంటే **ఒక మీడియంలో వింటూ .... మరొక మీడియంని వంట పట్టించు కుంటామని** విద్యార్థులు అంటున్నారు. లేదు .. లేదు.. ఒకే మీడియం చాలని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఉపాధ్యాయులు బోధన చెప్పటం చెప్పకపోవడం తర్వాత... టెక్నాలజీ, విద్యారంగ సంస్కరణల ఒప్పందాలు పిల్లలకు లాభమా నష్టమా చెప్పాల్సింది ప్రభుత్వాలు. నష్టమేనని విద్యారంగ శ్రేయోభిలాషులు తమ అనుభవం ద్వారా చెబుతున్నారు. కాని అమలు కాకుండానే విమర్శించడం తగదని ప్రభుత్వాలు చెబుతున్నాయి. **మేకను సింహం బోనులో పెట్టి చూద్దాం ఏం జరుగుతుందో** అన్నట్లు ఉంది. అందుకే విద్యారంగంలో చేసుకునే ఎలాంటి ఒప్పందాలైన విద్యార్థులతోనే చేసుకోవాలి.

**విద్యార్థులతో ఒప్పందం :**

సమాజంలో నగుబాటు కాకుండా, నైతిక విలువలతో, సమాజాభి వృద్ధికి దోహదపడే విధంగా బడిలో చదువు కోసం; గొంతు కోసుకునే పోటీ ర్యాంకుల చదువు కాకుండా, బడి అనంతరం సుఖవంతమైన జీవితాన్ని ఆస్వాదించే దానికోసం; చిన్న ఒత్తిడిని కూడా తట్టుకోలేక మధ్యలోనే తనువును చాలించకుండా, మనోధైర్యాన్నిచ్చే చదువు కోసం; ప్రకృతిని, మట్టి మనుషులను, కులాలకు, మతాలకు అతీతంగా ప్రేమించే గుణాన్నిచ్చే చదువు కోసం; సమిష్టి తత్వం, సమానత్వ భావన, సమైక్య జీవనం పెంపొందించే భావనలు బడిలోనే పునాది వేసే చదువు కోసం; స్త్రీ, పురుష భేదం లేకుండా అందరూ సమానమే అనే భావన పెంపొందించే చదువు కోసం; సరిపడా ఉపాధ్యాయుని నియమించే విధంగా విద్యార్థులతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవాలి.

ఈ ఒప్పందం అమలుకు ఉపాధ్యాయులు వాచ్ డాగ్ లాగా వ్యవహరించాలి. **తమ శక్తినంత కూడదీసుకుని విద్యార్థులకు చదువు చెప్పే బాధ్యతను తీసుకోవాలి.** ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎన్ని అవరోధాలను ఏర్పడినా, ఎవరెన్ని బోధినేతర కార్యక్రమాలను రుద్ది మానసిక ఆందోళనకు గురిచేసినా, పిల్లలకి చదువు చెప్పటం ప్రథమ లక్ష్యంగా.. లక్షణంగా ఉపాధ్యాయులు కూడా పిల్లలతో ఒప్పందం చేసుకోవాలి. అప్పుడే విద్యార్థులకు, వారిని కన్న తల్లిదండ్రులకు, చుట్టూ వున్న సమాజంకు మనబడి పైన, ఉపా ధ్యాయుల పైన, ప్రభుత్వాల మీద నమ్మకం ఏర్పడుతుంది... అందుకే విద్యారంగంలో ఎవరైనా విద్యార్థులతోనే ఒప్పందం చేసుకోవాలి అప్పుడే ఈ బడి బతుకుతుంది పిల్లల చదువు కంచికి వెళ్లకుండా ఉంటుంది.





**కోరెడ్ల రమాప్రభ**
ఉత్తరాంధ్ర పిడిఎఫ్
గ్రాడ్యుయేట్ అభ్యర్థి

# మండలిలో ప్రశ్నించే వాణిగా ఉంటా

"ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపై ప్రశ్నించే పార్టీల్లేవు. శాసన మండలిలో ఆ ప్రశ్నించే వ్యక్తిగా నేను ఉంటాను. నాకు మొదట ప్రాధాన్యత ఓటువేసి గెలిపించండి" అంటూ రమాప్రభ నామినేషన్ సందర్భంగా తెలిపారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజ్. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే ఉద్యమాలకు, వైజాగ్ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం అండగా నిలుస్తానని ఆమె ఉద్ఘాటించారు.

ర్యాలీ అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన సభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2007లో శాసనమండలి పునరుద్ధరణ జరిగిన తర్వాత పిడిఎఫ్ ఏర్పాటు చేసి 15 ఏళ్ళుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, రైతులు, కార్మికుల సమస్యలపై చట్టసభల్లోనూ, బయటా ఉద్యమాలు చేస్తున్నామన్నారు.

మరొక పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులది ప్రజాపక్షమని, అందుకే శాసన మండలిని ప్రజా సమస్యలను చర్చించే వేదికగా మార్చామని చెప్పారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రశ్నిస్తే సహించలేని ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రాథమిక విద్యను శాశనం చేసే విధానంపై పిడిఎఫ్ పోరాడుతోందని తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెరమీదకు రావాలంటే పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో యుటియఫ్ సిఐటియు తదితర సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

**భారీ జనంతో రమాప్రభ నామినేషన్ :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ నామినేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 16న విశాఖలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. స్వచ్ఛందంగా తరలి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు, పట్టభద్రులు, నిరుద్యోగులు, మహిళల సందడితో అత్యంత కోలా హలంగా వేలాదిమందితో ర్యాలీ జరిగింది. ర్యాలీ అగ్ర భాగంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, వామపక్షాల నేతలు సిహెచ్ నర్సింగరావు, మరుపల్లి పైడిరాజు, కె. లోకనాథం, ఎం.జగ్గునాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ సహా ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 250 సంఘాల నాయకులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

నగరంలోని సరస్వతీ పార్కు నుంచి జిల్లా కలెక్టరేట్ వరకూ ర్యాలీ సాగింది. దారిపొడవునా అభిమానులు, ర్యాలీ సాగింది. ప్రజా సంఘాలకు చెందిన మహిళలు ర్యాలీని ఆశీర్వదిస్తూ పుష్పాలతో స్వాగతం పలికారు. అనంతరం కలక్టరేట్‌లో జిల్లా కలక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు నామినేషన్ పత్రాన్ని రమాప్రభ అందజేసారు.




# ప్రశ్నించే గొంతుకలను గెలిపించాలి

ప్రశ్నించే గొంతులకు గెలిపించాల్సిన అవసరం ఉందని ప్రోగ్రసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) ఎమ్మెల్సీలు పిలుపునిచ్చారు. పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్నది పదవుల కోసం, హోదా కోసం కాదని అన్నారు. ప్రజాసమస్యలపై చట్టసభల్లో పాలకులను నిలదీసేందుకే పోటీ చేస్తున్నారని తెలిపారు. పిడిఎఫ్ తరుపున తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ నియోజక వర్గ అభ్యర్థిగా పి.బాబురెడ్డి చిత్తూరు కలెక్టరేట్‌లోనూ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోతుల నాగరాజు, ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డి అనంతపురం కలెక్టరేట్‌లోనూ ఫిబ్రవరి 22న నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మాట్లాడుతూ తమను గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకవుతామని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అనంతపురంలోని గుత్తిరోడ్డులోని చలమారెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జి మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పనని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అటకెక్కాయని తెలిపారు. పైగా, వైసిపి ప్రభుత్వం సమస్యలపై ప్రశ్నించే వారి గొంతు నొక్కుతోందని, అక్రమ కేసులు బనాయిస్తోందని అన్నారు. వీటిపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలమంతా శాసన మండలిలో గట్టిగా నిలదీస్తున్నా మని, బయట కూడా పోరాటాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల బలం పెరిగితే మరింతగా పోరాడే, ప్రభుత్వ మెడలు వంచే శక్తి వస్తుందన్నారు. ఈ సభకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్యక్షత వహించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో జరిగిన విద్యా సదస్సులో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ వైసిపి ఏ ముఖం పెట్టుకుని ఉపాధ్యా యులను, ఉద్యోగులను ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. నాలుగేళ్లుగా పిఆర్‌సి ఇవ్వలేదని, డిఎలు ఇవ్వలేదని, కనీసం జీతాలు కూడా ఒకటో తేదీ వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఉపాధ్యాయు లను భర్తీ చేయకపోగా, నూతన విద్యా విధానం పేరుతో పాఠశాలల సంఖ్యను కుదించిందన్నారు. ఉపాధ్యాయ పోస్టులకు ఎసరు పెడుతోందని విమర్శించారు. యుటిఎఫ్, ఎస్‌టియు, సిఐటియు, ఎపి రైతు సంఘం, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ తదితర ప్రజా సంఘాల నాయకులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.










# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పిడిఎఫ్ (ప్రోగ్రసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులు బుధవారం నాడు అభిమానులు, మద్దతుదారుల నడుమ కోలాహలంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పీడీఎఫ్ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, సాబ్జి, మాజీ ఎమ్మెల్సీలు డాక్టర్ గేయానంద్, జల్లివిల్సన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. గుత్తిరోడ్డులోని చలమారెడ్డి ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను చట్టసభలకు పంపిచాలన్నారు. మాట తప్పను.. మడమ తిప్పను .. అన్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్కమాటను నిలుపుకోలేదని చెప్పారు. ఆయన మాటా తప్పాడు...మడమా తిప్పాడూ అని ఎద్దేవా చేశారు. చట్ట సభల్లో ప్రజా సమస్యలపై ఇప్పుడు చర్చ జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. అవి బూతుల సభలాగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పీడీఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని గుర్తు చేశారు. ఈ బలాన్ని మరింత పెంచే విధంగా ఇక్కడికొచ్చిన ప్రజాసంఘాలన్నీ కలిసి పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించి మండలికి పంపాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే గొంతుకలను మండలికి పంపడం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించగలం అన్నారు. ఎమ్మెల్సీ సాబ్జి మాట్లాడుతూ మండలి ఎన్నికలు కౌరవులు, పాండవులకు మధ్య జరుగుతున్న పోరు అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిలదీసే పిడిఎఫ్ అభ్యర్థులను ఓడించేందుకు అధికారపార్టీ సాయశక్తులను ఒడ్డుతోందని చెప్పారు. దీన్ని ప్రజా సంఘాల ఐక్య బలంతో తిప్పికొట్టి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ఇన్ని ప్రజాసంఘాలు వచ్చి తమ అభ్యర్థిత్వాన్ని బలపరచడంతోనే తమకు నైతిక విజయం లభించినట్టయిందన్నారు. అధికార వైసిపి ఈ ఎన్నికల్లో ఏదో రకంగా గెలుపొందేందుకు సర్వశక్తులు ఒడ్డుతోందన్నారు. కొంత మంది అధికారులను ఇక్కడికి పంపి ప్రలోభ పెట్టే ప్రయత్నాలు ఇప్పటికే చేస్తోందన్నారు. దీన్ని ప్రజా సంఘాల నాయకులు తిప్పికట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికలకు సమయం తక్కువగానున్న సమయంలో మరింత అప్రమత్తతో వ్యవహరించాల్సిన అవసరముందన్నారు.

ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విస్మరించారని తెలిపారు.

ఈ సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎప్పటికప్పుడు మండలిలో పోరాటం సాగించామని గుర్తుచేశారు. సిపిఎస్‌పైనా, పిఆర్‌సిపైనా మండలిలో గొంతెత్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ఈ సమస్యలపై పోరాటాన్ని సాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి, యుటిఎఫ్, ఎస్టీయు, ఐద్వా, ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




**ఈ లోకంలో "స్త్రీ లేకపోతే జననం లేదు",**
**"స్త్రీ లేకపోతే గమనం లేదు",**
**"స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు"...**
**అసలు "సృష్టే లేదు"..**

అటువంటి స్త్రీలుగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం..

నయా ఉదారవాద విధానం మహిళల హక్కులు రక్షణ సమాన అవకాశాల పరిధుల్ని ధ్వంసం చేస్తున్నాయి.. సాధికారత గురించి చెప్పుకుంటున్న కాలంలో మహిళల మీద జుగుప్సాకరమైన దాడులు పెరిగాయి. సభ్య సమాజం సిగ్గుపడేలా వావివరుసలు కనుమరుగై పోతున్నాయి... ప్రపంచీకరణ నేపథ్యంలో సాహితీ సాంస్కృతిక రంగాలలో వస్తున్న మార్పులు విష సంస్కృతిని పెంచుతున్నాయి..


**ఎన్.అరుణకుమారి**
యుటీయఫ్ రాష్ట్ర కార్యదర్శి

లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యనేరాలు మరింత వికృతంగా పెరిగాయి...

అన్యం పుణ్యం తెలియని పసిపాపల మీద లైంగిక దాడులు, సాంఘిక దురాచారాలు కట్టలు తెంచుకుంటున్నాయి..

ఇంతటి సంక్లిష్ట స్థితిలో సైతం సామాజిక బంధనాలను ఎదిరించి అనేక రంగాలలో మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా పురోగమనం వైపు పయనిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం..

**మహిళా దినోత్సవ నేపథ్యం - ప్రపంచ వేదికపై చర్చ**

1793లో మానవ హక్కుల పత్రం రూపొందించబడినప్పుడు ఫ్రెంచి మహిళలు మహిళలకు ఉరికంబా లెక్కే హక్కు ఉన్నప్పుడు పార్లమెంటులో ప్రవేశించే హక్కు ఎందుకు ఉండదు అని ప్రశ్నించారు కార్మిక వర్గ సిద్ధాంత పితామహుడు కారల్ మార్క్స్.

1868లో మొదటి ఇంటర్నేషనల్‌లో స్వయంగా మహిళల హక్కులసమస్యను ప్రస్తావించారు... పరిశ్రమలలో పనిచేయడానికి అధిక సంఖ్యలో మహిళలు ముందుకు రావాలని మహిళా కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించే సరైన చట్టాలను చేయాలని స్పష్టం చేశారు.

1889లో ప్యారిస్ లో రెండవ ఇంటర్నేషనల్ సందర్భంగా స్త్రీ పురుషులకు సమాన హక్కులు జాతి, లింగ భేదాలు వివక్షతలకు అతీతంగా సమానమైన వేతనం డిమాండ్ చేశారు...

1893 సెప్టెంబర్ 19న న్యూజిలాండ్ స్త్రీలకు మొదటిగా ఓటు హక్కు కల్పించింది..

**నిర్బంధాల నడుమ యూనియన్ల ఏర్పాటు**

అమెరికాలోని కుట్టుపని, బట్టల మిల్లులో పనిచేసే మహిళా కార్మికులు చీకటి గదిలో భరించలేని యంత్రాల శబ్దాల మధ్యలో పనిచేయాల్సి ఉండేది. పనిచేసేటప్పుడు ఒకరితో ఒకరు మాట్లాడు కోకూడదు.

వేతనం లేకుండానే అదనపు పని చేయాలి. ఈ స్థితి నుండి మెరుగైన పరిస్థితులను సాధించుకోవాలంటే సంఘటిత రూపం అవసరమని భావించిన మహిళలు 1900 సంవత్సరంలో యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు.

**మొదటి అంతర్జాతీయ సోషలిస్టు మహిళా సదస్సు**

- జర్మనీలోని స్టట్ గార్డ్ నగరంలో 1907లో జరిగింది.
- కామ్రేడ్ క్లారా జట్కిన్ చొరవతో జరిగిన ఈ సదస్సులో 15 దేశాలకు చెందిన 59 మంది మహిళలతో సమన్వయ కమిటీ ఏర్పడింది.
- 1908 లో కుట్టు పనివారు తక్కువ పనిగంటలు, ఓటు హక్కు కోసం న్యూయార్కులో 15000 మంది మహిళలతో భారీ ప్రదర్శన చేపట్టారు.
- 1910లో కోపెన్హాగ్ లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు మహిళల రెండవ మహిళా సభలో క్లారా జెట్కిన్ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించారు. **(తరువాయి 16వ పేజీలో)**

# తప్పు ఎవరిది? FAULT శిక్ష ఎవరికి...? PUNISHMENT

గత 3 సం॥లుగా ఉపాధ్యాయులను వివిధ కారణాలతో ఇబ్బంది పెట్టడం, ఒత్తిడికి గురి చేయటం, షోకాజ్ నోటీసులు ఇవ్వడం, సస్పెన్షన్ లాంటి చర్యలకు పాఠశాల విద్యాశాఖ పాల్పడుతుంది. ఉపాధ్యాయులను దోషులుగా చూస్తూ పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ నుండి గ్రామ సచివాలయ సిబ్బంది వరకు దాడి చేస్తున్నారు. సమాచారాన్ని క్షణాల్లో అప్‌లోడ్ చేయమని ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఉపాధ్యాయులు పని దొంగలని, బోధన చేయరని, కూర్చొని జీతాలు తీసుకుంటారని, అనవసరంగా ఉద్యమాల్లో పాల్గొంటారని, పేపర్లు దిద్దడం లేదని, పిల్లల వర్క్ బుక్స్‌ని కరెక్ట్ చేయడం లేదని సత్యదూర వ్యాఖ్యలు చేస్తున్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. ఏదో ఒక పేరుతో మెమోలు, సస్పెన్షన్‌లు చేస్తున్నారు. దిగువ స్థాయి అధికారులు ఈ విద్యా సంవత్సరంలో ఎంతమందికి మెమోలు ఇచ్చారు. ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు. వివరాలు పంపించాలని అధికారులపై విద్యాశాఖ ఉన్నతాధికారి ఒత్తిడి తేవటం, విద్యార్థుల ముందు ఉపాధ్యాయులను, ఎంఈఓ, డిఈఓ, ఆర్‌జెడి స్థాయి అధికారులను మందలించడం చేస్తున్నారు.. ఉన్నతాధికారి విజిట్ తదుపరి దిగువ స్థాయి అధికారులు పాఠశాలపై దాడి చేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందికి గురి చేస్తున్నారు.

నిజంగానే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పడం లేదా... పాఠశాల సమయం అంతా కాలక్షేపం చేసి, కూర్చుని జీతం తీసుకుంటున్నారా... అనవసరంగా రోడ్ల మీదకు వచ్చి పోరాటాలు చేస్తున్నారా... సెల్‌ఫోన్‌లో టీవీలు చూడటం, క్రికెట్ వీక్షించడం లాంటివి చేస్తున్నారా.. డైరీ, లెసన్ ప్లాన్ మాత్రమే విద్యార్థులు నైపుణ్య బోధనకు దోహదపడతాయా.. ఏ,బి,సి గ్రేడ్లుగా ఉన్న విద్యార్థులకు ఏరకంగా బోధన చేయాలి. ఇలాంటి పరిస్థితుల్లో అసలు పాఠశాలలో ఏం జరుగుతుంది ఏం జరగాలి అనే అంశాల మీద ఒక స్పష్టత ఉండటం అవసరం.

## పాఠశాలలో ఏమి జరుగుతున్నది

2022 జూన్ 26 నుండి ఉపాధ్యాయులకు, జూలై 5 నుండి విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమయ్యాయి. 2023 ఏప్రిల్ 30 నాటికి 220 రోజులు పని దినాలు ఉండాలని నిర్ధారించారు.

2022 ఆగస్టు 26 వరకు బ్రిడ్జి కోర్సులు, రెమిడియల్ కోచింగ్ నిర్వహించాలని సాధారణ బోధన వద్దని ఉత్తర్వులు ఇచ్చారు. బేస్‌లైన్ టెస్టులు నిర్వహించి A టు E వరకు గ్రూపులుగా పిల్లల్ని విభజన చేయాలని చెప్పారు. 2022 ఆగస్టు 27 నుండి చదువు ప్రారంభిద్దాం అనుకుంటే ఫేషియల్ అటెండెన్స్ యాప్‌తో టెన్షన్‌కి గురిచేసి, పిల్లల ఆన్‌లైన్ హాజరు నమోదు, దీక్ష యాప్‌ల లింకులు, పాఠశాల జరిగే సమయంలోనే ఎస్‌సిఇఆర్‌టి వారి ఆన్‌లైన్ శిక్షణ, యూడైస్ పూర్తికి సెలవులతో కలిపి 15 రోజులు, యూట్యూబ్ లింకులు, నిష్ట యాప్‌లు, CR యాప్‌లకే నవంబర్ నెల వరకు సరిపోయింది. విచిత్రమేమంటే మండల స్థాయిలో అందరూ హెచ్‌ఎంలకు ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, దానిలోనే విద్యాశాఖకు కావలసిన సమాచారాన్ని పోస్ట్ చేసి, పది నిమిషాలలోపు అప్‌లోడ్ చేయాలని హుకుం జారీ చేస్తున్నారు. పరీక్షలు జరిగే సమయంలో పెద్ద తతంగమే నడుపుతున్నారు. ప్రతిరోజు ఉదయం ఎంఆర్‌సికి వెళ్లి పరీక్ష పేపర్లు తెచ్చుకోవడం, పరీక్ష తర్వాత వాటిని ఎంఆర్‌సికి పంపించడం, అప్‌లోడ్ చేయటం, పరీక్షలు అయిన 2 రోజులలో పేపర్లు దిద్ది పిల్లలకు ఇచ్చి, ఆ ఫోటోలను అప్‌లోడ్ చేయాలి. వెంటనే మార్కులు ఆన్‌లైన్ చేయాలి. ఇవన్నీ చాలవన్నట్లు గుడ్లు 50 గ్రా॥లు తక్కువగా ఉండకూడదని నిబంధన, గుడ్లు, చిక్కీలు, సకాలంలో రాకపోయినా శిక్ష సప్లయ్ చేసే ఏజెన్సీలపై కాకుండా ఉపాధ్యాయులను బాధ్యులుగా చేస్తున్నారు. 15 రోజులకు ఒకసారి ఎండిఎం, టాయిలెట్ అంశాలు అప్‌లోడ్ చేయాలి. శానిటైజేషన్ కిట్స్ ఎప్పుడొస్తే అప్పుడు అత్యవసరంగా భావించి ఎంఆర్‌సికి వెళ్లి తెచ్చుకోవాలి. సాల్ట్ కిట్స్ అప్‌లోడ్ చేయాలి. బైజూస్ ట్యాబ్‌లలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతంత సమయం ఏ ఏ అంశాలు చూస్తున్నారో అప్‌లోడ్ చేయాలి.

ఫేషియల్ యాప్‌తో పాఠశాల ప్రారంభించబడి, పిల్లల హాజరు, గుడ్లు, చిక్కి సరఫరా, యూట్యూబ్ లింకు ద్వారా

శిక్షణ, CR కంప్లైంట్స్, నిష్ఠ యాప్ అప్‌లోడ్, ఈ మధ్యలో రకరకాల డిపార్‌మెట్ వాళ్ళు ఎవరో ఒకరు వచ్చి టాబ్లెట్స్, బాత్రూంలో లావెట్రీ కొలతలని విజిట్ చేసి ఆ వివరాలు ఉపాధ్యాయుల చేతే అప్‌లోడ్ చేయిస్తున్నారు. నాడు–నేడులో వస్తువులు కొనకుండా బిల్స్ అప్‌లోడ్ చేయమని ఒత్తిడి, 60 రకాల రికార్డులు, 26 రకాల యాప్‌ల అప్‌లోడ్‌తోనే రోజంతా అయిపోతుంది. ప్రతి సబ్జెక్టుకి ప్రతి చాప్టర్‌కి 10 నుంచి 15 వరకు వర్క్ షీట్లు విద్యార్థుల చేత పూరించటం, దిద్దడం. ఇది పాఠశాలలో జరుగుతున్న తంతు.

## ఇప్పుడున్న పరిస్థితుల్లో పాఠశాలలో ఏమి జరగాలి

10 నిమిషాలు ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు కోసం; 30 నిమిషాలు MDM కోసం; మూడు నెలలకు ఒకసారి విద్యార్థులకు హెల్త్ చెకప్; పిల్లలకు నోట్లు రాయించడం; దిద్దడం; ఎగ్జామ్స్ నిర్వహించి; మార్కులు రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలి. బైజూస్ ట్యాబ్‌లలో పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారో వివరాలు నమోదు చేయాలి. ఇక మిగిలిన సమయం అంతా బోధన కోసం, విద్యార్థుల నైపుణ్యాన్ని, నైతిక విలువలని, ఆరోగ్య దృఢత్వాన్ని పెంపొందించడం కోసం, దేశ సంస్కృతి సంప్రదాయాలను అలవర్చడం కోసం, విహారయాత్రలకు, సైన్స్ ఎగ్జిబిషన్లకు, స్పోర్ట్స్‌కి తీసుకెళ్లడం కోసం కేటాయించాలి.

ఎవరు చెప్పారని విద్యార్థులకు ట్రిబుల్ ఐటీలో సీట్ల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. NMMS ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ చేయించి, స్కాలర్‌షిప్‌లు తెప్పిస్తున్నారు. స్వచ్ఛందంగా పాఠశాలలో ట్యూషన్ సెంటర్స్, వెనకబడిన విద్యార్థుల కోసం అదనపు సమయాన్ని కేటాయింపు చేస్తున్నారు. స్వచ్ఛందంగా విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంచడం కోసం సమయాన్ని కేటాయించే ఉపాధ్యాయులు ప్రభుత్వానికి, అధికారులకి, నోటికొచ్చినట్లు మాట్లాడే వారికి కనిపించడం లేదు.

## ఎందుకు ఉపాధ్యాయులపై దాడి

విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయటం, పాఠశాలలు మూసివేతకు గురి అయ్యేటట్లు ప్రభుత్వం విధానాలను రూపొందించింది. ఉపాధ్యాయ పోస్టులను తగ్గిస్తూ సర్కులర్ 172, జీవో నెంబర్ 117 తీసుకురావడం వల్ల విద్యా వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. సాధారణ బదిలీలను సైతం నిర్వహించలేకపోవటం, ప్రమోషన్లు సక్రమంగా ఇవ్వలేకపోవడం, వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో సుదూర ప్రాంతాలకు ఉపాధ్యాయులను బదిలీ చేసారు. 12 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండటం, మరోకవైపు సాధారణ సెలవులు సైతం పెట్టుకోటానికి అవకాశం లేకపోవడం, ఆప్షనల్ హాలిడేస్ లేదా ఏదైనా పండుగ సెలవులను సైతం ఇవ్వడానికి గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు సంఘటితమై పోరాటానికి సిద్ధపడటం, రోడ్ల మీదకు వచ్చి ప్రభుత్వ విద్యారంగ సంస్కరణలకు వ్యతిరేకంగా నిలబడడాన్ని ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుంది. విద్యారంగ సంస్కరణలను సాఫీగా చేసుకోవచ్చని ప్రభుత్వం ఆలోచనలకు భిన్నంగా ప్రతిఘటన ప్రారంభం అవటాన్ని తట్టుకోలేకపోతుంది. అందుకే ఉపాధ్యాయులపై దాడిని ప్రారంభించింది.

## ఏమి చేయాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలి. ఇప్పుడు కేటాయించే సమయానికి అదనపు సమయాన్ని కేటాయించైనా విద్యార్థులకు బోధన చేయాలి. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి కృషి చేయాలి. విద్యార్థులకు ఆసక్తి ఉన్న విషయాలను గుర్తించి ప్రోత్సహించే విధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలి. పర్యవేక్షణ విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించే విధంగా ప్రోత్సహించాలి తప్ప కించపరుస్తూ షోకాజ్ నోటీసులు, సస్పెన్షన్‌లు చేయటం సరికాదు. బోధనకే ఉపాధ్యాయులను వినియోగించాలని, బోధనేతర పనులపై ఒత్తిడి తెచ్చి ఇబ్బంది పెట్టే చర్యలు కొనసాగిస్తే యుటియఫ్ రాష్ట్ర కమిటీ చూస్తూ ఊరుకోదని, ఉపాధ్యాయుల వ్యక్తిత్వాన్ని కించపరిస్తే సహించము. బాధ్యతలు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తూనే, ఉపాధ్యాయ హక్కులపై, ప్రభుత్వ విద్యారంగంపై దాడి చేస్తే చూస్తూ ఉండము.

# ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

- ఈ సభకు 17 దేశాల నుండి హాజరైన 100 మంది ప్రతినిధులు ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించారు.
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళల పోరాటాలకు సూచికగా సంవత్సరంలో ఒక రోజున ప్రత్యేకంగా పాటించాలని నిర్ణయించారు.
- కోపెన్ హగన్ మహాసభ నిర్ణయం మేరకు తొలిసారిగా ఆస్ట్రియా, డెన్మార్క్ జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో 1911 మార్చి 19న సుమారు పది లక్షల మంది స్త్రీలు, పురుషులు ఓటు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాలు, పని హక్కు, వృత్తి శిక్షణ మొదలైన డిమాండ్లపై ప్రదర్శన నిర్వహించారు.
- ఉపాధిలో లింగ వివక్షను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసి సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకున్న సోవియట్ సోషలిస్ట్ అక్టోబర్ విప్లవం విజయవంతం అయింది మార్చి 8 కావటం విశేషం. ఈ నూతన ప్రభుత్వం మార్చి 8ని మహిళా దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8ని రష్యా, చైనా, వియత్నం దేశాలు జాతీయ సెలవుదినంగా గుర్తించాయి.
- 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా గుర్తించింది.
- 1976 నుండి 1985 వరకు అంతర్జాతీయ మహిళా దశాబ్దంగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది.

### మహిళా సాధికారత అమడ దూరమేనా?

కరోనా విపత్తు సమయంలో ప్రపంచవ్యాప్తంగా చూస్తే మహిళా నాయకత్వంలో ఉన్న జర్మనీ, న్యూజిలాండ్, తైవాన్ లాంటి దేశాలు సమర్థవంతంగా ఎదుర్కోవడం మహిళల నాయకత్వ పటిమకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

- ఇటీవల జరిగిన మహిళా సాధికారత సర్వేలో భారతదేశం 193 దేశాలకు గాను 149వ స్థానంలో ఉన్నది.
- ఎంతో చిన్న దేశాలైన బంగ్లాదేశ్ 71 స్థానంలో, శ్రీలంక 111వ స్థానంలో ఉన్నాయి.
- భారతదేశంలో 1952వ సంవత్సరంలో పార్లమెంట్లో మహిళల భాగస్వామ్యం 4.4 శాతం ఉండగా నేటికీ 10.5 శాతం మాత్రమే ఉన్నది.
- ప్రస్తుతం లోక్సభలో 78 మంది రాజ్యసభలో 24 మంది మాత్రమే మహిళా పార్లమెంటు సభ్యులు ఉన్నారు.
- చట్టసభలలో 33% రిజర్వేషన్ హెచ్.డి దేవ గౌడ ప్రధానమంత్రిగా ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ నేటికీ ఆమోదం పొందకపోవడం దేనికి సంకేతం.
- 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్ ద్వారా 14 లక్షల పైబడి మహిళలు స్థానిక నాయకత్వంలో ఉన్న వాస్తవంగా వారి అధికారాలు అనుభవిస్తున్న వారి శాతం ఎంత?

### రాజ్యాంగ రక్షణ ఏది?

(13వ పేజీ తరువాయి)

- రాజ్యాంగంలో ఆర్టికల్ 19 స్వతంత్రంగా మాట్లాడే హక్కు, భావ ప్రకటన స్వాతంత్రం ఇస్తోంది .
- ఆర్టికల్ 16 /2 సమాన ఉపాధి అవకాశాలు ఉండాలంటే ఆర్టికల్ 15/1 న్యాయం అందరికీ సమానమే అంటోంది. ఆచరణలో వీటి అమలు ఏది ?
- దేశవ్యాప్తంగా 70% పైగా ఉన్న అసంఘటిత కార్మికులకు రంగంలో పనిచేసే మహిళ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఎక్కడ అమలవుతున్నది?
- కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చటం దేనికి సంకేతం?

### పెరుగుతున్న హింస లైంగిక అత్యాచారాలులి

నిర్భయ,దిశ చట్టాలు ప్రచార హోరుకే గాని బాధితులకి అండగా ఉన్నది ఏ మేరకు? థామ్సన్ అండ్ రాయిటర్ సంస్థ సర్వేలో ప్రపంచంలో మహిళలకు అతి ప్రమాదకరమైన దేశాలలో భారత్ ఒకటి కావటం దేనికి సంకేతం? అంతేకాదు లైంగిక హింస, సంస్కృతి సంప్రదాయాలు ,మహిళల అక్రమ రవాణా పై మూడు అంశాల్లో భారత్ ప్రథమ స్థానంలో నిలిచింది అంటే ఈ రంగాల్లో భారత్ పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని సర్వే చెబుతోంది. నిన్నటి జ్యోతి సింగ్ పాండే నుండి నేటి ప్రీతి హత్య వుదంతం వరకు, హత్రాస్ ఘటన నుండి బిల్ కిస్ భాను కేసు నిందితులను విడుదల చేయడం వరకు మహిళల రక్షణకు ఏ హామీ ఇస్తున్నది? అంతేకాదు లైంగిక దాడి, హత్య ఘటనలో పాల్గొన్న నేరస్తులకు మద్దతుగా ప్రదర్శనలు మహిళలకు న్యాయం ఎండమావే అని తెలియజేస్తోంది .మహిళలు బాలికలపై అన్ని రూపాల్లో హింస వివక్ష 2030 నాటికి సమూలంగా నిర్మిస్తామని మూడు సంవత్సరాల క్రితం ప్రపంచ దేశాల అధినేతలు ప్రతిన పూనారు కానీ ప్రపంచంలోని మహిళల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు తమ జీవితకాలంలో భౌతికమైన లేదా లైంగికమైన హింసకు గురవుతూనే ఉన్నారు

### బాలిక విద్య భారమేనా

ఏడున్నర కోట్లమంది మహిళలు బాలికలకు వారి 18వ పుట్టినరోజు కన్నా ముందుగానే పెళ్లి చేస్తున్నారని దీనివల్ల టీనేజ్లో గర్భస్రావాలు అధికంగా ఉన్నాయని, అది వారినీ విద్యకు అవకాశాలను దూరం చేయటమే కాదు వారి ఆరోగ్యాన్ని కూడా ప్రమాదంలోకి నెడుతుంది అని రాయిటర్ సంస్థ పేర్కొంది. కరోనా సమయంలో బాలికలు ఎక్కువ శాతం విద్యకు దూరం అయ్యారు అనేది ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. "భేటీ పడావో బేటి బచావో"లి అని చెప్తున్న కేంద్ర ప్రభుత్వం తన నూతన విద్యా విధానంలో బాలికలను విద్యకు దూరం చేసే విధంగా చర్యలు తీసుకుంటూ ఉంది. నూతన విద్యా విధానంలో బాల్యవివాహాల నిరోధానికి చేపట్టవలసిన చర్యలు ఏమీ లేవు. ఆరవ తరగతి నుండి

(తరువాయి 18వ పేజీలో)

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న** : చైల్డ్‌కేర్ లీవు ఒక విడతలో గరిష్టంగా ఎన్ని రోజులు వాడుకోవచ్చు.

**– పి.సీతారత్నం, నెల్లూరు**

**జవాబు : జిఓ ఎంఎస్ నం.199 ఆర్థిక; తేదీ.19.10.2022 ప్రకారం చైల్డ్‌కేర్ లీవు 180 రోజులు గరిష్టంగా 10 విడతలలో వాడుకోవచ్చు. అంతేకాని ఒక విడతలో ఎన్ని రోజులు వాడుకోవాలనే నిబంధన ఏదీలేదు.**

**ప్రశ్న** : విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగులను రిజర్వేషన్ కేవలం నియామకాలకేనా? పదోన్నతులకు కూడా వర్తిస్తుందా? ఎంత శాతం?

**– బి.నరసింహం, చిత్తూరు**

**జవాబు : విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగులకు నియామకాలతో పాటు పదోన్నతులలో కూడా 4% రిజర్వేషన్ వర్తిస్తుంది.**

**ప్రశ్న** : క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రిమెంట్ నిలుపుదలకి క్యుములేటివ్ ఎఫెక్ట్‌తో ఇంక్రిమెంట్ నిలుపుదలకి తేడా ఏమిటి?

**– జి.వి.కె.మూర్తి, శ్రీకాకుళం**

**జవాబు : క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రిమెంట్ నిలుపుదల చేస్తే ఆ ఒక్క సంవత్సరానికి ఇంక్రిమెంట్ ఇవ్వరు. తదుపరి సంవత్సరం రెండు ఇంక్రిమెంట్లు కలిపి ఇస్తారు. క్యుములేటివ్ ఎఫెక్ట్‌తో ఇంక్రిమెంట్ నిలుపుదల అంటే సర్వీసు మొత్తం ఆ ఇంక్రిమెంట్ కోల్పోవలసి వస్తుంది.**

**ప్రశ్న** : సిఎల్, మామూలు సంపాదిత సెలవు ఉండగా సమైక్యాంధ్ర సంపాదిత సెలవు వాడుకోకూడదని అంటున్నారు. వాస్తవమేనా?

**– సిహెచ్.కిషోర్ కుమార్, గుంటూరు**

**జవాబు : అలాంటి ఉత్తర్వులు ఏవీ లేవు. సిఎల్ ఉన్నా, సాధారణ సంపాదిత సెలవు నిల్వ ఉన్నప్పటికీ సమైక్యాంధ్ర సంపాదిత సెలవు వాడుకోవచ్చు.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేసిన సంవత్సరం తర్వాత మరణించారు. అతని భార్యకు ఫ్యామిలీ పెన్షన్‌గా అతను తీసుకునే పెన్షన్ వస్తుందంటున్నారు. అలా జీవితాంతం ఆమెకు వస్తుందా?

**– పి.శ్రీనివాస చక్రవర్తి, రాజమండ్రి**

**జవాబు : జిఓ నం.2 ఆర్థిక; తేదీ.17.01.2022 ప్రకారం రిటైరైన పిదప మరణించిన ఉద్యోగి విషయంలో అతని చివరి వేతనంలో 50% మించకుండా అతను మరణించిన తేదీ నుండి 7 సం॥లు లేదా అతను జీవించి ఉన్నాడు అనుకుంటే 67 సం॥ల వయస్సు నిండే వరకు ఏది ముందైతే అంతవరకు ఆయన భార్యకు చెల్లించ బడుతుంది. ఆ తదుపరి ఆమె జీవించి / పునర్వివాహం చేసుకొనేంతవరకు అతని చివరి వేతనంలో 30% కుటుంబ పెన్షన్‌గా చెల్లించబడుతుంది.**

**ప్రశ్న** : 25 సం॥ల సర్వీసు పూర్తి చేసిన లేదా 5 సం॥ల సర్వీసు మిగిలివున్న ఉద్యోగుల సేవా పుస్తకములు ఎ.జి. కార్యాలయానికి పంపాలని అంటున్నారు. ఎందుకు?

**– బి.కృష్ణమూర్తి, ఎన్‌టిఆర్ జిల్లా**

**జవాబు : పెన్షన్ల మంజూరు సందర్భంలో ఆలస్యం జరగకుండా ముందుగా సర్వీస్ రిజిష్టర్‌ను పరిశీలన చేసి వుంచాలనే ప్రభుత్వ ఉత్తర్వులమేరకు సిఎస్‌సి ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది.**

**ప్రశ్న** : మార్చి నెల జీతంలో మినహాయించే ఉద్యోగ సంక్షేమ నిధి గెజిటెడ్ ఉద్యోగులకు ఎంత మినహాయించాలి?

**– కె.నీలకంఠ ప్రసాద్, విజయనగరం**

**జవాబు : గెజిటెడ్ అయినా నాన్ గెజిటెడ్ అయినా ప్రతి ఉద్యోగికి ఉద్యోగ సంక్షేమ నిధి మినహాయింపు రూ.20/-లు మాత్రమే చేయాలి. గెజిటెడ్ వారికి ప్రత్యేక మినహాయింపు ఏమీ లేదు.**

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

"ఐక్యఉపాధ్యాయ" కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బంది గా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **– సంపాదకవర్గం**

ప్రవేశపెట్టిన సాంప్రదాయ వృత్తి విద్యా కోర్సుల ఫలితంగా ఆడ పిల్లలకు ఇంటి పని, పంటపని శుభ్రం చేయడం కూరగాయలు తరగడం వంటి కోర్సులు నేర్పి వంటింటికే పరిమితం చేసే ప్రమాదం ఉంది. ఆన్లైన్ సదుపాయాలు లేనీ పేద కుటుంబాలలో ఆన్లైన్ విద్యను ప్రవేశపెడితేముఖ్యంగా బాలికలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. విద్య వ్యాపారం అయినప్పుడు ఉచితంగా విద్య పొందే సదుపాయం లేక ఆడపిల్లలు చదువుకోగలిగే పరిస్థితి ఉండదు. నామమాత్రపు వేతనాలతో పనిచేసే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ దినసరి వేతన కార్మికులుగా బాలికలు మిగిలిపోతారు. పాఠశాల మరియు ఉన్నత విద్యారంగంలో లైంగిక అవమానతలు లైంగిక వేధింపుల నిరోధానికి నియంత్రణకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన ఎన్ఇపిలో లేదు.

### సంప్రదాయాల ముసుగులో పెరుగుతున్నమతతత్వ ధోరణులు

సంస్కృతి సాంప్రదాయాల పేరుతో మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను చీల్చి ప్రభుత్వాలు విరోధాలు పెంచుతున్నాయి. స్త్రీలు ఇంటిపట్టునే ఉండి కుటుంబాన్ని చూసుకోవాలని మనువాద ధోరణులు పెచ్చరిల్లుతున్నాయి. ఈ భావజాల వ్యాప్తికి పాఠశాల స్థాయి నుండి బీజాలు వేస్తున్నారు..

- ఉదాహరణకు సీబీఎస్సీ 11వ తరగతి పరీక్షల్లో మహిళలు బయటకు వెళ్లి ఉద్యోగం చేసిన కారణంగా పిల్లలు చెడిపోతారని ప్రశ్నించడం దేనికి ప్రతీక?
- కళాశాలలో, యూనివర్సిటీలలో హిజాబ్ ధరిస్తే రాకూడదు అని కర్ణాటక రాష్ట్రంలో దాడులు దేనికి సంకేతం?
- బెనారస్ హిందూ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ 6 గంటల తర్వాత అమ్మాయిలు బయట తిరగటం ఏమిటి? అని ప్రశ్నించడం ఏ మనవాద ధోరణి? యూనివర్సిటీలలో శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన సిలబస్ లేదా కరికులం బదులుగా జ్యోతిష్యం, చేతబడి లాంటి సిలబస్ బెనారస్ హిందూ యూనివర్సిటీ లాంటి యూనివర్సిటీల లో చేర్చడం ఏ మతతత్వ ధోరణిలకు సంకేతం?

### ఇంటా బయట వివక్షతతో డిజిట్ ఆల్ సాధ్యమేనా

ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ప్రచారము ఇవ్వడం జరుగుతోంది. అందులో భాగంగా ఈ సంవత్సరం డిజిట్ ఆల్ అనే కాన్సెప్ట్ ఇవ్వటం జరిగింది అంటే రేపటి టెక్నాలజీ ప్రపంచాన్ని అందరం అంది పుచ్చుకుందామని దీని భావన .ఇది ఏమేరకు సాధ్యమో పరిశీలిద్దాం. 1948 డిసెంబర్ 10న మానవ హక్కుల ప్రకటనలో స్త్రీలకు పురుషులతో సమానంగా నే హక్కులు ఉండాలని నిర్దేశించింది కానీ హక్కులు అనుభవించడం మాత్రం నామమాత్రంగానే ఉన్నది. చదువులో వివక్ష ఆడపిల్లలు పుట్టుక నుండి పెంపకం దాకా వివక్ష ఎదుర్కొంటున్నారు. ఆడపిల్లను ఖర్చు తక్కువగా ఉండే పాఠశాలలకు లేదా చదువులకు పంపటం మగపిల్లలను ఖరీదైన పాఠశాలలకు లేదా విద్యకు పంపడం అనేది మనదేశంలో ఎక్కువ శాతం గమనిస్తూ ఉన్నాము. ఈ రోజున సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో 35 శాతం మాత్రమే బాలికలు చదువుతూ ఉన్నారు. ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీలో మూడు శాతం మాత్రమే బాలికలు చదువుతూ ఉన్నారు.

(16వ పేజీ తరువాయి)

### ఇంటిలో వివక్ష

కుటుంబంలో రెండవ శ్రేణి పౌరురాలు గాని మహిళలు లేదా బాలికలు చూడబడటం అనాదిగా మన భారత దేశంలో వస్తున్న సంప్రదాయంగా గమనిస్తూ ఉన్నాము. ఇంటి పనులు పిల్లల పెంపకం మహిళలు లేదా బాలికల యొక్క బాధ్యతగా పురుషులేకాదు స్త్రీలు కూడా భావించటం దీనికి ప రాకాష్ట. బాలికలు విద్యావంతులైతే సమాజం విద్యావంతం అవుతుంది అనేటువంటి నానుడిని నిజం చేయాలి అని అంటే మనమందరము బాలిక విద్య కోసం పాటుపడవలసిన అవసరం ఉంది. కానీ ఇరాన్ లాంటి దేశాల్లో బాలిక విద్యను వ్యతిరేకించే మొక్కలు ఇటీవల కాలంలో 30 పాఠశాలల పైన విషవాయువులు చెన్నాయి అని అంటే ఇది దేనికి సంకేతం ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల్లో ఇరాన్ లాంటి దేశాల్లో మహిళలపై ఆంక్షలు మనం ని త్యము చూస్తూనే ఉన్నాము ఈ సందర్భంలో ఈ కరోనా విపత్తు తర్వాత బాలిక అనేక శాతం దొరకు దూరము అవుతున్న సందర్భంలో డిజిట్ ఆల్ అని ఐక్యరాజ్యసమితి నానిడి ఏ మేరకు విజయవంతం అవుతుందో చూద్దాం

### మనం ఏం చేయాలి?

- బాలికలు,మహిళలకు చేటు కలిగించే ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలి.
- బాలిక విద్య సాధనకు ఉపాధ్యాయులుగా కృషి చేయాలి.
- సమాన అవకాశాలకు వివిధ సంఘాలతో పోరాటాలలో భాగస్వాములు కావాలి.
- బాలికలు మహిళలపై దాడులు జరిగినప్పుడు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి.
- బాలికలు ,మహిళల సమగ్ర అభివృద్ధికి సంఘటిత పోరాటాలు చేయాలి.
- ఉపాధ్యాయ సంఘ కార్యకలాపాలలో చురుకైన పాత్ర నిర్వహించాలి అప్పుడే గురజాడ వారు అన్న ఆధునిక మహిళ చరిత్ర తిరగరాస్తుంది అన్నది నిజం అవుతుంది.

### పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం:::

పై అంశాలన్నీ పరిశీలిస్తే మహిళల సమస్యలు నానాటికి పెరుగుతున్నాయి... వీటిని మౌనంగా సహించకుండా మహిళలు పోరాటాలలోకి వస్తున్నారు. అయితే సమస్యల తీవ్రతతో పోలిస్తే పోరాటాల సంఖ్య తక్కువగా ఉన్నది .మహిళల సమస్యలు కేవలం వారికి సంబంధించినవి కాదు, మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసేవి.అందువల్లనే వివిధ రంగాలలో మార్పులను ఎప్పటికప్పుడు మహిళా కార్యకర్తలు నిరంతరం అధ్యయనం చేయాలి. పోరాటాల్లోకి వస్తున్న మహిళల్ని ఐక్యపరచాలి. అసంఘటితంగా ఉన్న లక్షలాది మహిళలని సంఘటితం చేయాలి. నూతన సమాజం కోసం స్త్రీ, పురుషులు అందరూ కలిసి ముందుకు అడుగు వేయాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ స్ఫూర్తితో మొదలైందో అదే పోరాటం ఈ తరాలకు కూడా అందజేయాలి.

# జిల్లాల కౌన్సిల్ సమావేశాలు

పార్వతీపురం

## సమస్యలపై పోరుకు కలిసి రావాలి

ఫిబ్రవరి 19న స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో యుటిఎఫ్ రెండో జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విద్యాసదస్సులో పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం అమలు పేరిట కేంద్రంలోని బిజెపి మెప్పు పొంది, తద్వారా స్వంత ప్రయోజనాలు కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యావ్యవస్థను బలిపీఠంపై కూర్చోపెట్టిందని విమర్శించారు. విద్యాసంస్కరణల పేరిట ప్రాథమిక విద్యను రాష్ట్రంలో పూర్తిగా ధ్వంసం చేసే విధానాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే 3,4,5, తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం, 10మంది విద్యార్థుల కన్నా తక్కువ ఉన్న పాఠశాలల విలీనానికి రంగం సిద్ధం చేసిందని తెలిపారు. నాడు-నేడు పేరిట సంస్కరణలు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ముందు ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీచేయాలన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించి, ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతున్నారని, అందుకే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆర్‌జెడి ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను ఓట్లు అడిగే ముందు వారికి మీరు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయంగా బైజూస్‌తో పాటు ఇతర 13యాప్‌ల ద్వారా వారిపై తీవ్రమైన ఒత్తిడి పెంచిందన్నారు. తాము పర్యవేక్షణకు వ్యతిరేకం కాదని, పర్యవేక్షణ పేరిట అనుసరిస్తున్న అస్తవ్యస్థ విధానాలను ఖండిస్తున్నామన్నారు.

రాష్ట్రకార్యదర్శి సిహెచ్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులపైనే కాకుండా అన్ని వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడిని గుర్తించి, రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్, బకాయి డిఎల చెల్లింపు, సక్రమంగా జీతాల చెల్లింపులుపై జరుపుతున్న పోరాటాలకు కలిసి రావాలని కోరారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి పిడిఎఫ్ అభ్యర్థి కె.రమాప్రభ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విద్యార్థి, సమస్యలపై ఎన్నోఏళ్లుగా శాసనమండలిలో ప్రశ్నిస్తూ, చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరిస్తున్నది పిడిఎఫ్ ఎమ్మెల్సీలేనని అన్నారు. శాసనమండలిలో వారి సంఖ్యను పరిమితం చేయడానికి రాబోవు ఎన్నికల్లో వారిని శాసనమండలిలో అడుగుపెట్టనివ్వకుండా చేయడానికి అధికార ప్రభుత్వం అనేక ప్రలోభాలకు పాల్పడుతుందని విమర్శించారు. వీరి చర్యలను గమనించి నిజాయితీ, చిత్తశుద్ధి గల పిడిఎఫ్ అభ్యర్థులను గెలించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. సదస్సులు పెద్దఎత్తున ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏలూరు

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి

ఫిబ్రవరి 19న స్థానిక లయన్స్ కల్యాణ మండపంలో యుటిఎఫ్ రెండో జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విద్యాసదస్సులో పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం అమలు పేరిట కేంద్రంలోని బిజెపి మెప్పు పొంది, తద్వారా స్వంత ప్రయోజనాలు కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యావ్యవస్థను బలిపీఠంపై కూర్చోపెట్టిందని విమర్శించారు. విద్యాసంస్కరణల పేరిట ప్రాథమిక విద్యను రాష్ట్రంలో పూర్తిగా ధ్వంసం చేసే విధానాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే 3,4,5, తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం, 10మంది విద్యార్థుల కన్నా తక్కువ ఉన్న పాఠశాలల విలీనానికి రంగం సిద్ధం చేసిందని తెలిపారు. నాడు-నేడు పేరిట సంస్కరణలు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ముందు ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీచేయాలన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించి, ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతున్నారని, అందుకే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆర్‌జెడి ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను ఓట్లు అడిగే ముందు వారికి మీరు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయంగా బైజూస్‌తో పాటు ఇతర 13యాప్‌ల ద్వారా వారిపై తీవ్రమైన ఒత్తిడి పెంచిందన్నారు.

తాము పర్యవేక్షణకు వ్యతిరేకం కాదని, పర్యవేక్షణ పేరిట అనుసరిస్తున్న అస్తవ్యస్థ విధానాలను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రకార్యదర్శి సిహెచ్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులపైనే కాకుండా అన్ని వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడిని

గుర్తించి, రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్, బకాయి డిఎల చెల్లింపు, సక్రమంగా జీతాల చెల్లింపులుపై జరుపుతున్న పోరాటాలకు కలిసి రావాలని కోరారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి పిడిఎఫ్ అభ్యర్థి కె.రమాప్రభ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విద్యార్థి, సమస్యలపై ఎన్నోఏళ్లుగా శాసనమండలిలో ప్రశ్నిస్తూ, చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరిస్తున్నది పిడిఎఫ్ ఎమ్మెల్సీలేనని అన్నారు. శాసనమండలిలో వారి సంఖ్యను పరిమితం చేయడానికి రాబోవు ఎన్నికల్లో వారిని శాసనమండలిలో అడుగుపెట్టనివ్వకుండా చేయడానికి అధికార ప్రభుత్వం అనేక ప్రలోభాలకు పాల్పడుతుందని విమర్శించారు. వీరి చర్యలను గమనించి నిజాయితీ, చిత్తశుద్ధి గల పిడిఎఫ్ అభ్యర్థులను గెలించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. సదస్సులు పెద్దఎత్తున ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**గుంటూరు**

## గుంటూరు జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం విజయవంతం

గుంటూరు జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం గుంటూరు లోని రెవిన్యూ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు, అతిధులుగా హాజరైనారు. నూతన కౌన్సిల్ సమావేశం ఉదయం 10 గంటలకు పతాక ఆవిష్కరణ కార్యక్రమంతో ప్రారంభం అయింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ పతాక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో జాతీయ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు వి.విశ్వనాధం, ఎస్.టి.ఎఫ్.ఐ. పతాకాన్ని, యుటియఫ్, ఎస్.టి.ఎఫ్.ఐ.లలో పనిచేసిన సీనియర్ నాయకులు ప్రభుదాసు, యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎన్.తాండవకృష్ణ ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన నూతన కౌన్సిల్ సమావేశమును జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి అధ్యక్ష తవహించి నడిపించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కౌన్సిల్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రభుత్వ అధికారుల విధానాలను ఎండగట్టారు. యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ యుటియఫ్ కార్యకర్తలు పరిస్థితులకు అనుగుణంగా మిలిటెన్సీ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.

అనంతరం కార్యదర్శి నివేదికను ఇతర నివేదికలను ప్రవేశ పెట్టారు. సభ అన్ని నివేదికలు పై చర్చించి ఆమోదం తెలిపింది. 14 శాఖల వారు వారి రిపోర్ట్ ఇచ్చారు. ఎన్నికల అధికారి ఎ.కృష్ణసుందరరావు ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

**పల్నాడు**

## ఎన్ఇపికి యుటీయఫ్ పూర్తి వ్యతిరేకం

యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కొత్త రఘురామయ్య కళాశాల ఆడిటోరియం (నాగటి నారాయణ ప్రాంగణం)లో ఫిబ్రవరి 26న నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని కెఎస్ లక్ష్మణరావు ఆవిష్కరించగా ఎటిఎఫ్ఐ జెండాను యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, యుటిఎఫ్ జెండాను యుటిఎఫ్ ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు ఎ.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ఆర్టికల్ 21ఎ ప్రకారం ప్రాథమిక విద్య ప్రాథమిక హక్కు అని, దాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని గుర్తు చేశారు. దేశంలో రెండు కోట్ల మంది బాల కార్మికులుంటే పల్నాడు జిల్లాలో 1.50 లక్షల మంది ఉన్నారని తెలిపారు. దేశంలో 50 శాతం విద్య కార్పొరేటీకరణ అయ్యిందని, దాన్ని ఇంకా పెంచడానికి, మతతత్వాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానం (ఎన్ఇపి-2020)కు యుటిఎఫ్ సంపూర్ణ వ్యతిరేకమని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం కళాశాలలు ఏర్పాటు చేసి విద్యాభివద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసేలా విలీన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, తన అనాలోచిత నిర్ణయాలతో ఉపాధ్యాయులకు ద్రోహం చేస్తోందని మండిపడ్డారు.

పలాస నుండి అనంతపురం వరకు యుటిఎఫ్ చేపట్టిన బస్సు యాత్రలో 100కు పైగా ప్రాథమిక పాఠశాలలు పరిశీలించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత గుర్తించామని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను ఎలా అమలు చేయాలో కూడా వారికి తెలీదని, అయినా అర్థంకాని ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో సిపిఎస్ రద్దు, ఒపిఎస్ పునరుద్ధరణకు యుటిఎఫ్ నిక్కచ్చిగా పోరాడాలని పిలుపునిచ్చారు. 2007లో ఊపిరి పోసుకున్న పిడిఎఫ్ నిర్మాణాత్మక ప్రతిపక్షమని, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తొలి నుండీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, ప్రజల కోసం పాటుపడుతోందని, ఉత్తరాంధ్ర, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపుకు యుటిఎఫ్ కృషి చేయాలని కోరారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై మాట్లాడే ధైర్యం వైసిపి, టిడిపి, జనసేనకు లేవని, కేంద్ర ప్రభుత్వ విధానాలపై మండలిలో పిడిఎఫ్ అభ్యర్థులే గళమిప్పుతారని ఉద్ఘాటించారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలల విలీనం వల్ల

పిల్లలు చదువులకు దూరం కావడమే కాకుండా వేలాది టీచర్ పోస్టులు రద్దయ్యాయని, ఇది నిరుద్యోగులకూ నష్టమని అన్నారు. యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి ఒత్తిడి వల్ల రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులందరూ ఉపాధ్యాయులను దోషులుగా చూపుతున్నారని విమర్శించారు. అయినా స్థైర్యం కోల్పోకుండా ఉపాధ్యాయులు వ్యవహరించాలని, యుటిఎఫ్ ఉపాధ్యాయులు హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ సౌహార్ధ సందేశమిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజ్యాతిరేక విధానాలపై యుటిఎఫ్, సిఐటియు కలిసి ఉద్యమించాలన్నారు. అనంతరం జాతీయ విద్యావిధానం వల్ల కలిగే నష్టాలు, విద్యా రంగంలో వస్తున్న పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యలపై ఎ.నాగేశ్వరరావు, ఇతర నాయకులు మాట్లాడారు.

నూతన కమిటీ ఎన్నిక ఈ సందర్భంగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులుగా పి.ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులుగా ఎం.మోహన్‌రావు, సహాధ్యక్షురాలుగా ఎ.బాగేశ్వరిదేవి, ప్రధాన కార్యదర్శిగా జి.విజయసారధి, కోశాధికారిగా జె.వాల్యా నాయక్, ఆఫీస్ బేరర్స్ ఎన్నికయ్యారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ టి.ఎస్.ఎల్.ఎన్ మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా, నాయకులు ఎన్.సుందరరావు, టి.తిరుపతిస్వామి, షేక్ జమాల్, సిపిఎస్ జిల్లా కమిటీ కన్వీనర్ టి.అరుణ్ కుమార్, ఎమ్‌డి అబ్దుల్ గఫార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బాపట్ల**

## బాపట్ల నూతన కౌన్సిల్ సమావేశం

అద్దంకి ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో అద్దంకి నందలి శ్రీనివాస కళ్యాణ మండపం నందు ఫిబ్రవరి 12న బాపట్ల జిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశం జిల్లా శాఖ అధ్యక్షులు జే. వినయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఉదయం 10 గంటలకు జాతీయ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ మురళి, ఎస్.టి.ఎఫ్.ఐ. పతాకాన్ని రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కౌన్సిల్ సమావేశం ఉదయం విద్యా సదస్సుగాను, సాయంత్రం కౌన్సిల్ సమావేశంగా నిర్వహించడమైనది. విద్యా సదస్సునకు ముఖ్యఅతిథిగా డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ గారు హాజరైనారు. వీరు ప్రసంగిస్తూ ప్రభుత్వం పాఠశాల విద్య పట్ల అనుసరిస్తున్న విధానం నష్టదాయకమని అన్నారు. పాఠశాల విద్యను మాతృభాషలో బోధించాలి తప్ప ఆంగ్ల మాధ్యమాన్ని తప్పనిసరి చేయకూడదన్నారు. వివిధ రాష్ట్రాలు దేశాలలో అనుసరిస్తున్న విధానాలను తెలియజేశారు.

ఆ,యా దేశాలలో మాతృభాషకిస్తున్నటువంటి ప్రాధాన్యతను తెలియజేశారు. అలాగే మూడు,నాలుగు, ఐదు తరగతుల విలీనాన్ని తప్పుపట్టారు. భారత దేశంలో పాఠశాల విద్య విధానం అమలులో తీసుకు వచ్చిన, పాటించిన విధానాలు తెలియ జేశారు. జాతీయ విద్యా విధానం గూర్చి తెలియజేశారు. తదుపరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ ప్రభుత్వ వైఖరి, సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యాన్ని ఖండించారు. తరగతుల విలీనం, సర్దుబాటు, పదోన్నతులు, బదిలీలు అంశాలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. చిత్తశుద్ధి లేని ఈ ప్రభుత్వం ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చెప్పలేమన్నారు. సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రానున్న కాలంలో యుటియఫ్ చేపట్టే ఉద్య మాలలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు గారు ఉపాధ్యాయుల ఉద్దేశించి ప్రస్తుత పరిస్థితులు వివరించారు.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఒ.వీ. వీరారెడ్డి, ఎస్.రవి అలాగే జె.వి.వి. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య గారు సందేశ మివ్వడమైనది. విద్యా సదస్సు అనంతరం అధ్యక్షులు వినయ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ ప్రారంభమైనది. ఎన్నికల అధికారిగా కొమ్మోజు శ్రీనివాసరావు వ్యవహరించారు.

ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు కార్యదర్శి నివేదికను, కోశాధికారి మచ్చ వెంకటేశ్వరరెడ్డి ఆర్థిక నివేదికను కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు. సభ్యులు నివేదికలపై చర్చించి ఆమోదించడమైనది.

నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు పాపారావు అధ్యక్షులు జె. వినయ్ కుమార్ సహధ్యక్షులు బి.బిక్షాలుబాబు సహాధ్యక్షురాలు ఆర్.హరిప్రియ ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు, కోశాధికారి ఎం. వెంకటేశ్వర రెడ్డిలను ఎన్నుకోవడమైనది.

జిల్లా కార్యదర్శులుగా జి.శాంతారావు, కె.రవిబాబు, యు. చెంచయ్య, పి.హరిబాబు, కె.వి.శ్రీనివాసరావు, ఎం.వి.బి. సుబ్రహ్మణ్యం, వి. విజయలక్ష్మి, వి.సుజాత, పి.రామాంజనేయులు, ఎస్.కె. జానీబాషా, ఎం.సురేష్ లను ఎన్ను కోవడమైనది.

రాష్ట్ర కౌన్సిలర్స్ గా కె.వెంకయ్య, సి.హెచ్.బాపయ్య, హరిపూర్ణ ప్రసాద్, ఆర్.పద్మావతి లను ఎన్నుకోవడమైనది. జిల్లా ఆడిట్ కమిటీగా జె.బాబురావు కన్వీనర్, సభ్యులుగా ఎస్.డి.హబీబ్, కె.వి.ఎన్. కోటేశ్వరరావు, పి. వలీఖాన్, టి. సుబ్బారావు లను ఎన్నుకోవడం జరిగినది. ఎయిడెడ్ కన్వీనర్ గా కె.శ్రీనివాసరావును, అకడమిక్ సెల్ కన్వీనర్‌గా సి.హెచ్.హనుమంతరావు, ఎం.డి. కాసింలను ఎన్నుకోవడం అయినది.

**తిరుపతి**

## నూతన విద్యా విధానాలతో...

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్-ఎస్ కన్వెన్షన్ హాలులో ఫిబ్రవరి 26న యుటిఎఫ్ తిరుపతి జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం యూటీఎఫ్ పతాకావిష్కరణ అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కౌన్సిల్ సమావేశాలను ప్రారంభించారు. ఈ సమావేశాలనుద్దేశించి ఎమ్మెల్సీ విఠపు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో "ఇటీవల కాలంలో తీవ్రమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ప్రపంచ బ్యాంకుకు తలొగ్గి కేంద్రం, కేంద్రానికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద నూతన విద్యాసంస్కరణలను అమలు చేస్తోందని తెలిపారు. ఫలితంగా ప్రాథమిక విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. 8,4,5 తరగతుల విలీనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా పది లోపు విద్యార్థులే ఉన్న 230% పైగా ప్రాథమిక పాఠశాలున్నాయనీ, వీటన్నిటినీ త్వరలో మూసివేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని వాపోయారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 4వేల స్కూళ్లకు మాత్రమే మ్యాపింగ్ చేసిందనీ, తద్వారా 26వేల ఉపాధ్యాయ పోస్టులను కోల్పోయే ప్రమాదం వచ్చిందని వివరించారు. జగన్ ఇంగ్లీష్ మీడియం, బైజూస్ అంటూ ప్రాథమిక విద్యా వ్యవస్థను గాలికొదిలేశాడని ధ్వజమెత్తారు.

విద్యావ్యవస్థ చరిత్రలో ఉపాధ్యాయ పోస్టులు పెరుగుతూ వచ్చాయే "తప్ప తరగడం ఎన్నడూ చూడలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ వర్గాన్ని శత్రు వర్గంగా చూస్తోందనీ, అందుకే వారిపై 'కక్షగట్టి "బోధనేతర పనులను అప్పజెప్పుతోందంటూ మండిపడ్డారు. ప్రత్యామ్నాయ విద్యావిధానాల అమలులో ఏపీ తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నూతన విద్యావిధానాలను తిరస్కరించడమే కాకుండా ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని అమలు చేస్తే తీరుతామంటూ కేంద్రానికి స్పష్టం చేయడం అనుసరణీయమని అన్నారు. ఆ తరహా ప్రత్యామ్నాయ విద్యావిధానాల వైపు ఏపీ అడుగేయకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకు విద్యావిధానాలను అనుసరిస్తూ పోతే చివరకు ప్రభుత్వ బడుల్లో రెగ్యులర్ టీచర్లే ఉండరనీ, ఒప్పంద ఉపాధ్యాయులను పెట్టి వెట్టిచాకిరి చేయించుకోవడం తధ్యమన్నారు. ఇకనైనా ఉపాధ్యాయులు ఐక్యంగా ఉండి వారి హక్కులను సాధించుకోవడమే కాకుండా, మెరుగైన విద్యావ్యవస్థ నిర్మాణానికి కారణభూతులు కావాలని పిలుపునిచ్చారు.

అంతకుముందు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ అంటే ఒక నిజం అని చాటిచెప్పేలా కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. సూర్య కేంద్రసిద్ధాంతాన్ని ప్రపంచానికి తెలియజేసిన శాస్త్రవేత్త లినార్డ్ బ్రూనోను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు సీఎం జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ, బకాయిలు చెల్లించే వరకూ, ఏటా డీఎస్సీ నోటిఫికేషన్, ఉపాధ్యాయ ఖాళీలను పూరించే వరకు యూటీఎఫ్ కార్యకర్తల పోరాటం ఆగకూడదని స్పష్టం చేశారు. పిడిఎఫ్ తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబిరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధానకార్యదర్శి ముత్యాలరెడ్డి, నాయకులు జి.శ్రీనివాసులు, సూర్యప్రకాష్, జయంతి, సునీల, వెంకటకష్ట, విజయ్ కుమార్, రాజేష్, దామోదర శెట్టి, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యమ గొంతుకను గెలిపించండి: పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పొక్కిరెడ్డి, మీగడ**

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్మిక, కర్షక, నిరుద్యోగ, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల గొంతుకై నిలిచే పిడిఎఫ్ ఉద్యమ అభ్యర్థులను గెలిపించాలని పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలుకు పిడిఎఫ్ అభ్యర్థులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని చెప్పారు. నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలల కుదింపు, పోస్టుల తగ్గింపుపై విస్తత ఉద్యమం చేపడతామన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లోని ఉపాధ్యాయులకు, సిబ్బందికి గుర్తింపు కార్డులు, హెల్త్‌కార్డులు, సంక్షేమ నిధిని ఏర్పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వంటి వెట్టిచాకిరీ విధానాల రద్దుకు పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యాయులు పట్టభద్రులు వారి మొదటి ప్రాధాన్యతా ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకే వేసి గెలిపించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్రకార్యదర్శి లక్ష్మీరాజా నిర్వహించారు.

**అన్నమయ్య**

## ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు

ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు బోధన చేయాల్సిన ఉపాధ్యాయులపై ఒత్తిడి తేవడం తగదని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ విమర్శించారు. అన్నమయ్య జిల్లా యుటియఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం రాయచోటిలో శివ నర్సింగ్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు బి.హరిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 9వేలకు పైగా సింగిల్ టీచర్స్ స్కూల్స్ ఉన్నాయని, వారందరి చేత పదుల సంఖ్యలో యాప్‌ల పేరుతో బోధనేతర కార్యక్రమాలు చేస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు బోధన చేయాల్సి వస్తుందని తెలిపారు.

పని సర్దుబాటు పేరుతో రకరకాల ఉత్తర్వులు ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. విమర్శిం చారు. ఇప్పటికే వున్న యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూంటే, రద్దు చేయకపోగా అదనంగా బైజూస్ పేరుతో ఏ రోజుకు ఆ రోజు టాబ్‌ల సమాచారం అప్‌లోడ్‌తో అదనంగా ఉపాధ్యాయులపై భారం మోపడం ఎలా విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేసారు. బైజూస్ టాబ్‌ల వినియోగంపై ఒక స్పష్టమైన విధానం ప్రకటించాలని కోరారు. బైజూస్‌లో ఉన్న కంటెంట్ టెస్ట్‌బుక్ కంటెంట్ మధ్య వున్న తేడా వల్ల విద్యార్థులు తీవ్ర గందరగోళంకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

బైజూస్ వల్ల అదనపు విద్యా ప్రమాణాలు ఏమి ఒనగూరటం లేదని, ఆ మాటకొస్తే బైజూస్‌కి బోధనకి అవకాశం ఇవ్వడం విద్యార్థులకు నష్టమని చెప్పారు. ఎన్నికల డ్యూటీ బోధనేతర కార్యక్రమానికి ఉపాధ్యాయులను దూరంగా ఉంచామని చెబుతున్న ప్రభుత్వం, అన్ని రకాల యాప్‌లనుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని డిమాండ్ చేసారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి జాబీర్ మాట్లాడుతూ పరీక్షల పేరుతో అంతా అయోమయం, ఉపాధ్యాయులపై కక్ష సాధించే విధంగా ఉన్నాయని విమర్శించారు. పరీక్ష పేపర్లు ముందుగానే యూట్యూబ్‌లో రావడం ఎలా చూడాలని, ఇది విద్యార్థులకు నష్టమని తెలిపారు. నాడు-నేడు పేరుతో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారు. దీనిని అధికారులు గమనించకుండా ఉపాధ్యాయు లపై ఒత్తిడి తేవడం వల్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. రోజుకో రకమైన ఉత్తర్వులు, పాఠశాల సమయంలోనే ఆన్‌లైన్ ట్రైనింగ్, బోధన సమయాన్ని హరిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించి విద్యార్థులకు స్వేచ్ఛ వాతావరణంలో బోధన చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.

ఈ సమావేశం జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సహాధ్యక్షులు శివారెడ్డి, కె.హేమలత, కోశాధికారి అక్రం బాషా, జిల్లా కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్, గోపాల్ నాయక్, వెంకట సుబ్బయ్య, గంగాదేవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణా రెడ్డి, చెంగల్‌రాజు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప**

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

కడప పట్టణంలోని యుటిఎఫ్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ అధ్యక్షతన యుటిఎఫ్ కడప జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 12న జరిగింది.

కౌన్సిల్ సమావేశాలలో ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, యుటిఎఫ్ పతాకాన్ని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన సమావేశంలో బి.లక్ష్మి రాజా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని సేవా రంగంగా కాకుండా వ్యాపారీకరణ దృష్టితో చూస్తున్నారన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ విద్యను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ విద్యను కార్పొరేటీకరిస్తున్నారని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో పాలకులు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ పేద,బడుగు, బలహీన వర్గాల వారికి విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఈపీని అమలు చేసే సాకుతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ, ప్రభుత్వ విద్యకు పాడె కడుతున్నారని దుయ్యబట్టారు.

ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటానని, అధికారంలోకి వచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలు అమలు చేస్తామని, సకాలంలో డిఏలను చెల్లిస్తామని ఎన్నికల వాగ్దానంగా ప్రకటించారన్నారు. ఉద్యోగుల అండదండలతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి గద్దెనెక్కాక ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించాడన్నారు. మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి ఉన్న వేతనాలలో కోత విధించి చరిత్రకెక్కాడని ఎద్దేవా చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్,ఏపీజిఎల్ఐ సొమ్ములను తమ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులంటేనే భయపడుతున్నదని, ఆ భయానికి కారణమేంటో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను దూరం చేసేందుకే ఎన్నికల విధుల నుండి తప్పించామని ప్రకటించు కుంటున్న ప్రభుత్వం నిత్యం పాఠశాలల్లో చేయిస్తున్న బోధనేతర కార్యక్రమాలపై ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఎన్నికల విధుల నుండి తప్పించగలరేమో కానీ ఉద్యోగ, ఉపాధ్యాయులలో ఉన్న అసంతృప్తిని తొలగించ లేరన్నారు. తమ సమస్యలపై ప్రశ్నిస్తే సహించలేని ప్రభుత్వం ఉద్యోగులపై ఉపా ధ్యాయులపై కన్నెర్ర చేస్తూ ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నా రన్నారు. సమస్యలను పరిష్కరించాలే తప్ప,

ఉద్యమాలపై నిర్భంధం సమస్యలకు పరిష్కారం కాదన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులను, ప్రభుత్వ తొత్తులను ఓడించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటూ ప్రజా, ఉద్యోగుల గొంతుకలను వినిపించే కత్తి నర్సింహారెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా, పోతుల నాగరాజును పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపించాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తులో పాలకుల తీరు మారకపోతే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహార్ పాల్గొని ప్రసంగించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.రూతు ఆరోగ్య మేరీ, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎన్.నాగార్జున రెడ్డి, వై.మస్తానయ్య, డి.వి. రవీంద్రుడు, యస్.దావుద్దీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సుజాత రాణి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

**అనంతపురం**

## జిపిఎస్ తేవడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమే

ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేయకపోగా జిపిఎస్ తేవడం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడమే అనియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 12న స్థానిక ఉపాధ్యాయ భవనంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం గోవిందరాజులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, సిఐటియు నాయకులు నాగేంద్ర కుమార్, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ.. పాధ్యాయుల సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని అన్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణచివేస్తోందన్నారు. విలీనం పేరుతో 40 వేల పాఠశాలలను 7500కు తగ్గించి వేస్తోందన్నారు. తద్వారా ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందని చెప్పారు. ఒకటి, రెండు తరగతులను అంగన్‌వాడీ కేంద్రాల్లో కలపడం వల్ల ప్రాథమిక పాఠశాల వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి తలెత్తిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీబీఎస్ఈ సిలబస్ అమలు చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

ప్రభుత్వం ఆర్థిక పరమైన ప్రయోజనాలను, ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వడంలేదని, సకాలంలో జీతాలు చెల్లించకుండా ఉందన్నారు. దీంతో వారు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలపై అదనంగా రుసుము వసూలు చేస్తున్నా రన్నారు. ఇది ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక నష్టమే కాకుండా వారి రేటింగ్ పడిపోతోందన్నారు. వర్క్ అడ్జస్టమెంట్‌ను యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. సిఐటియు నాయకులు నాగేంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగం ఎటు పోతుందో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం నాడు-నేడు పేరుతో పాఠశాలలను ఆధునీకరించి విలీనం పేరుతో మూసివేస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వాలపై మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వివిధ రకాల యాప్‌లతో ఉపాధ్యాయులను వేధిస్తోందన్నారు. దీనికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడక పోతే భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక :** యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రమణయ్య, అధ్యక్షులుగా లింగమయ్య, సహాధ్యక్షులుగా రామప్ప, సరళ, కోశాధికారిగా రాఘువేంద్ర, కార్యదర్శులుగా ప్రమీల, అర్జున్, హనుమంతరెడ్డి, రాముడు, అబ్దుల్ వహాబ్ ఖాన్, సంజీవ్ కుమార్, రవి కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సుబ్బరాయుడు, మెంబర్లుగా వెంకట్రామిరెడ్డి, రాజేంద్ర, ఓబులేసు, చితప్ప, గంగాధర్, రాష్ట్ర కౌన్సిలర్‌గా పి.ఈశ్వరయ్య, దేవేంద్రమ్మ, సూర్యనారాయణలను ఎన్నుకున్నారు

### ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# ప్రభుత్వ ఉత్తర్వులు

### మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరుపై డిటిఏ వివరణ

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**DIRECTORATE OF TREASURIES AND ACCOUNTS**

**From:**
The Director of Treasuries and Accounts,
1st floor, Nidhi Bhavan, Behind APIIC
building, IT Park, Mangalagiri,
AI – 522 503

**To:**
The President/General Secretary,
A.P. United Teachers Federation,
Chennupati Bhavan
Vijayawada - 520 002.

Lr No: Fin02-18069/28/2023-H SE,-DTA Dt.27/02/2023

Sir,

**Sub:** PS –T&A Department – School Education department - Sanction of Medical Reimbursement - Clarifcation sought for-Issued.

**Ref:** 1. G.O.Ms.io.74, Health Medical and Family Welfare (K1) Department, dated 15-03-2005.
2. G.O.Ms.No.68, Health Medical and Family Welfare (K1) Department, dated 28-03-2011.
3. G.O.Ms.No.180, School Education (SER.I) Deptt, dt. 18-11-2022.
4. Your Lr. io. 202/2023 dated 06-02-2023.

****

In response to the letter 4th cited, it is to inform that drawal of Medical Reimbursement (MR) bill is diferent from its sanction. The orders issued vide reference 3rd cited(copy enclosed) speaks only about drawal of MR claims whereas the GOs 1st and 2nd are regarding powers of scrutiny and sanction.

Therefore, for any relaxation to the GO 2nd cited, orders from Government with the concurrence of Finance Dept. are required.

This is for information.

(This has got the note approaal of DTA)

Yours faithfully,
**Gvs Tirupathi Raju**
for Director of Treasuries and Accounts

****

### మున్సిపల్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల మ్యాపింగ్ గురించి

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**

**From:**
S. Suresh Kumar, IAS
Commissioner of School Education
"B" Block, Anjaneya Towers
Ibrahimpatnam, Vijayawada, AP

**To:**
The Director of Treasuries and Accounts
1st Floor, Nidhi Bhavan, Behind APIIC building,
IT Park, Mangalagiri,
AI – 522 503

Lr.Rc.No. 13/26/2022-Est(3)7-CSE Dt.23.02.2023

Sir,

**Sub:** School Education - Entrustment of supervision and administrative responsibilities of the Municipal Schools to the School Education Department - Request to map the cadre strength of Municpal Teachers working in Municipal High Schools to then respective Head Masters in the state for the purpose of drawing salaries of Municipal Teachers through the School Education Department - Reg.

**Ref:** 1. G.O.Ms.No.84, MA & UD (D1) Dept. Dt.24.06.2022
2. This office Proceeding Rc.No.ESE02-13/26/2022-Est. 3-CSE, Dt.25.06.2022
3. Your Lr.No.Fin02-18067/3/2022-H SEC-DTA, Dt.26.08.2022
4. This office Memo No.13/26/2022-Est-Part(1), Dt. 02.09.2022, 19.09.2022 and 30.09.2022
5. G.O.Ms.No.180, School Education (Ser.II) Dept., Dt. 18.11.2022
6. This Office Memo No.ESE02-12021/143/2022-Est.2-CSE-Part (1), Dt.21.11.2022
7. G.O.Ms.No.182, MA & UD (D1) Dept., Dt.29.11.2022
8. This office Letter Rc.No.13/26/2022-Est.(3) 7-CSE, Dt. 03.12.2022
9. Lr.Roc.No.21022/3/2022/E, Dt.12.12.2022 of the Commissioner & Director of Municipal Administration, AP
10. This office Lr. Rc.No.13/26/2022-Est(3) 7-CSE, Dt. 24.12.2022
11. Your Lr.No.Fin02-18067/3/2022-H-SEC-DTA, Dt. 21.02.2023.

****

I wish to inform you that in the reference 11th cited 303 new DDO codes have been allotted to Municipal High Schools.

Further, I am to state that, I am submitting herewith the consolidated list of mapping of Municipal High Schools institution wise / DDO wise, and I request you to issue necessary instructions to the concerned authorities to map the cadre strength of Municipal Teachers working in Municipal High Schools to their respective Head Masters in the state for the purpose of drawing salaries of Municipal Teachers through the School Education Department at an early date.

Encl : As above

Yours faithfully,
**Muvva Ramalingam**
for Commissioner of School Education

****

## ఉపాధ్యాయుల బదిలీలలో డిఇఓ పూల్ ఉపాధ్యాయుల స్టేషన్ పాయింట్ల గురించి

**GOVERNMENT OF ANDHRA PRADESH SCHOOL EDUCATION DEPARTMENT**

**Memo.No.ESE02-14/11/2022-EST4-CSE Dt:23/02/2023**

**Sub:** School Education – Ensuring of subject teachers in the High Schools and required number of teachers in Foundational Schools, Foundational School Plus – AP Teachers (Regulation of Transfers) Guidelines, 2022 – Certain instructions issued – Reg.

**Ref:** 1) G.O.Ms.No.187, School Education (Ser.II) Dept., Dt:10.12.2022.

2) This office Procgs.Rc.No.ESE02-14/11/2022-EST4-CSE-Part(1), Dt:10.12.2022.

3)G.O.Ms.No.190, School Education (Ser.II) Dept., Dt:21.12.2022

4)This office Memo.No.ESE02-14/11/2022-EST4-CSE-Part(1), Dt:24.12.2022.

***

In continuation of the instructions issued by this office in references 1st to 4th cited, all Regional Joint Directors of School Education and District Educational Officers in the State are instructed to award station points to teachers who are kept in DEO pool and allotted to needy schools, taking into consideration their salary drawing post during that period.

This has got the approval of the Commissioner of School Education, A.P.

**Muvva Ramalingam**
Joint Director, O/o.CSE., A.P

***

## 25 సం॥ల సర్వీసు నిండిన ఉపాధ్యాయుల సేవా పుస్తకములు ఏజికి పంపాలి

**GOVERNMENT OF ANDHRA PRADESH SCHOOL EDUCATION DEPARTMENT**

**Memo.No.ESE02-16021/81/2022-PENSION-CSE Dt.24/02/2023**

**Sub:** SE- Pension- submission of the Service Books in respect of employees who have completed (25) years /5 years leftover service to send the pension authorizing authority for service verification -certain Instructions issued -Reg.

**Ref:** Lr.No.D2/1894442/2022, Dated: 07/02/2023 of the Director, Treasuries & Accounts Department, A.P., Mangalagiri.

***

A copy of the letter in the reference cited is here with communicated to the all the Regional Joint Directors of School Education and District Educational Officers in the state wherein the Director, Treasuries & Accounts Department, A.P., Mangalagiri have instructed all the pension sanctioning authorities working under their control for sending the service books in respect of the Govt. employees who have completed 25 years or service/ 5 years left over service to the pension sanctioning authority i.e., the State Audit Department or Accountant General for service verification as per 4(b) of Appendix 1 in APRPR, 1980.

As such, all the RJDSE's and DEO's/ pension sanctioning authorities in the state are requested to follow the above instructions issued by the Director, Treasuries & Accounts Department, A.P., Mangalagiri and take necessary action accordingly.

**Encl:-** As reference above

**Dasi Venkata Suprakash**
For Commissioner of School Education

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002.
ఇ-మెయిల్ **:ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**



కుప్పంలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సమావేశం



మన్యంలో యుటియఫ్ జిల్లా సమావేశం

# సదస్సులు - సమావేశాలు




శ్రీకాకుళంలో



కడపలో



కర్నూలులో - మహాప్రస్థానం కవితా పఠనం



పల్నాడు జిల్లా డిఇఓపై కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తున్న జిల్లా ఫ్యాప్టో



కడప డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా




ఎన్.టి.ఆర్.జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం



కృష్ణా జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం




అధ్యయన వేదిక సమావేశం పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

RNI : APMUL00457 VOL - 4 ISSUE - 03 KRISHNA/VIJAYAWADA PAGES - 28 Date of Pub: 13/03/2023 Date of Posting : 20,21/03/2023 Licence No.D/VJ/159/2021-23

# జిల్లా కౌన్సిల్ సమావేశాలు





తిరుపతి






పల్నాడు




బాపట్ల




అన్నమయ్య




మన్యం




కడప




అనంతపురం






గుంటూరు




ఏలూరు

TO

________________________

________________________

________________________